www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

యాదాద్రి భువనగిరి జిల్లాలో
విలేకరులు కావలెను:

వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు
యాదాద్రి భువనగిరి, భువనగిరి రూరల్, అడ్డగూడూరు, బీబీనగర్,
యాదగిరిగుట్ట, రాజపేట, బొమ్మలరామారం, గుండాల,
సంస్థాన్ నారాయణపురం, ఆత్మకూర్, రామన్నపేట, ఆలేరు
మండలాలలో పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

సెల్: 9985389183, 7386949183

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 140 | మంగళవారం | 18, మార్చి 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥

## కోల్‌కతా హైకోర్టుకు వెళ్లవచ్చు



- అత్యాచార బాధితుల తల్లిదండ్రులకు సుప్రీంకోర్టు అనుమతి

**న్యూఢిల్లీ,మార్చి17(వార్త వేదిక సూర్య):** కోల్‌కతాలోని ఆర్జీ కర్ మెడికల్ కాలేజీలో అత్యాచారం, హత్యకు గురైన బాధితురాలి కేసులో మరింత లోతుగా దర్యాప్తు జరిపేందుకు సీబీఐని ఆదేశించాలని కోరుతూ ఆమె తల్లిదండ్రులు వేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు ధర్మాసనం విచారించింది.

మిగతా 2లో..

## గ్రీన్ కార్డ్ హోల్డర్లకు వేధింపులు




- ఎయిర్‌పోర్టులో నిర్బంధిస్తున్న యూఎస్ అధికారులు

**వాషింగ్టన్,మార్చి17(వార్త వేదిక సూర్య):** డోనాల్డ్ ట్రంప్ అధ్యక్ష పగ్గాలు చేపట్టాక అమెరికాలో ఉన్న వలసదారులకు చుక్కలు చూపిస్తున్నారు. అమెరికా ఫస్ట్ అన్న నినాదంతో అధికారంలోకి వచ్చిన ట్రంప్.. ఆ దిశగా వేగంగా అడుగు

మిగతా 2లో..

## ప్రభుత్వ తీరుకు నిరసనగా ఎఐఎం వాకౌట్



**హైదరాబాద్,మార్చి17(వార్త వేదిక సూర్య):** ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. సభ నిర్వహణపై ఓవైసీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వకుండా.. అధికార పక్షానికే ఎక్కువ సమయం కేటాయించడాన్ని ఓవైసీ తప్పుబట్టారు. అసెంబ్లీలో ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ మాట్లాడుతూ.. సభలో మాట్లాడుదామంటే మైక్ ఇవ్వరు. అధికార పక్షం ఇలా చేయడం మంచిది

మిగతా 2లో..




# పురుడు పోసుకున్న రాజీవ్ యువవికాసం

- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ- నిరుద్యోగులకు రుణాలు
- సబ్సిడీ ద్వారా రుణాలు అందచేత
- లాంఛనంగా ప్రారంభించిన సిఎం రేంవత్

**హైదరాబాద్,మార్చి17(వార్త వేదిక సూర్య):** రాజీవ్ యువ వికాసం పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అసెంబ్లీ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, పలువురు పార్టీ నేతలతో కలిసి ఈ పథకాన్ని సీఎం ప్రారంభించారు. కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటైన తొలి ఏడాదిలోనే 54 వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని అన్నారు. తొలి ఏడాదిలోనే ఇంత భారీ సంఖ్యలో ఉద్యోగాలు ఇచ్చిన రాష్ట్రం మరొకటి లేదన్నారు. రాష్ట్రంలో 50లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 43 లక్షల కుటుంబాలకు రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నామన్నారు. త్వరలోనే స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉన్న 65 లక్షల మంది మహిళలకు 1.20 కోట్ల నాణ్యమైన చీరలు పంపిణీ చేయనున్నట్లు- సీఎం వెల్లడించారు. రాష్ట్రంలోని ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని నిలబెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. దేశానికి స్వాతంత్య్రం వచ్చిన ఇన్నేళ్లలో ఇప్పటివరకూ కులగణన జరగలేదు. సమాజానికి ఎక్స్ రే వంటి కులగణన దేశమంతా జరగాలని రాహుల్ గాంధీ చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ.. అసెంబ్లీలో బిల్లు కూడా ప్రవేశపెట్టాం. ఎస్సీల వర్గీకరణ కోసం 35 ఏళ్లుగా ఉద్యమం సాగుతోంది. దశాబ్దాలుగా నానుతున్న ఎస్సీ వర్గీకరణపై కూడా అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టాం. అబద్ధాల పునాదుల మీద మేము ప్రభుత్వాన్ని నడపలేం. గత ప్రభుత్వం భారీగా అవినీతి, దుబారాకు పాల్పడింది. దుబారా

మిగతా 2లో..

## ఒకప్పుడు ఉద్యోగాల కోసం ధర్నాలు



- ఇప్పుడేమో నోటిఫికేషన్ల మధ్య గ్యాప్ కోసం ధర్నాలు
- ఉద్యోగాలు, ఉపాధి పథకాలతో యువతను ఆదుకుంటున్నాం
- డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క

**హైదరాబాద్,మార్చి17(వార్త వేదిక సూర్య):** తెలంగాణలో ఒకప్పుడు ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలని

మిగతా 2లో..

## బీసీ రిజర్వేషన్ బిల్లు కోసం కేంద్రంపై ఒత్తిడి

- తానే నాయకత్వం వహిస్తానన్న సీఎం రేవంత్
- అసెంబ్లీలో బిసి, ఎస్సీ రిజర్వేషన్ బిల్లులు ఆమోదం
- ప్రభుత్వానికి మద్దతు ప్రకటించిన విపక్ష బిఆర్ఎస్

**హైదరాబాద్,మార్చి17(వార్త వేదిక సూర్య):** రిజర్వేషన్ల సాధనాకు తాను నాయకత్వం వహిస్తానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కలిసి కట్టుగా అందరం ప్రధాని మోదీ వద్దకు

మిగతా 2లో..



## తెలుగు వర్సిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరు

- బిల్లును ఆమోదించిన తెలంగాణ శాసనసభ
- చర్లపల్లి రైల్వే స్టేషన్‌కు పొట్టి శ్రీరాములు పేరు!
- కేంద్ర మంత్రులకు ముఖ్యమంత్రి రేవంత్ సూచన

**హైదరాబాద్,మార్చి17(వార్త వేదిక సూర్య):** తెలుగువర్సిటీ పేరు ఇక సురవరం ప్రతాపరెడ్డి వర్సిటీగా మారనుంది. దీనికి సంబంధించిన బిల్లును అసెంబ్లీలో




ప్రవేశ పెట్టారు. పొట్టి శ్రీరాములు వర్సిటీ పేరు మార్పు బిల్లును మంత్రి దామోదర రాజనర్సింహ సభలో ప్రవేశ పెట్టారు. దీనిపై చర్చ అనంతరం బిల్లును సభ ఆమోదించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. తెలుగు విశ్వ విద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును తొలగిస్తూ సురవరం ప్రతాప్ రెడ్డి పేరు

మిగతా 2లో..



## తెలంగాణ ప్రతినిధుల లేఖలకు ఆమోదం

- వారానికి రెండు రోజులు బ్రేక్‌కు టిటిడి అనుమతి

**తిరుమల,మార్చి17(వార్త వేదిక సూర్య):** తెలంగాణ ప్రజాప్రతినిధులకు తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి శుభవార్త వినిపించింది.. వారానికి రెండు సార్లు తెలంగాణ నేతల సిఫార్సు లేఖలు అనుమతించాలని నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు

మిగతా 2లో..



## పెరగనున్న ఎండల తీవ్రత

**హైదరాబాద్,మార్చి17(వార్త వేదిక సూర్య):** రాష్ట్రంలో ఎండల తీవ్రత కొనసాగుతోంది. చాలాప్రాంతాల్లో 40 డిగ్రీల పైబడి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. మరో 4 రోజులు పాటు ఎండల తీవ్రత ఇదే రకంగా కొనసాగనుంది. ముఖ్యంగా మంగళవారాల్లో కొమరం భీం, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరించింది. అయితే, 21 నుంచి 24 వరకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఓ మాదిరి వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొంది. ఇక, హైదరాబాద్‌లో వచ్చే మూడు రోజుల్లో 38-40 డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముందని తెలిపింది. ఆసిఫాబాద్ జిల్లాలోని ఆసిఫాబాద్ మండలంలో ఆదివారం రాష్ట్రంలోనే అత్యధికంగా 42.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. అదే జిల్లా కెరమెరిలో 42.3, బెజ్జూరులో 42.1, రెబ్బెనలో 41.9, కౌటాలలో 41.8, తిర్యాణి, పెంచికల పేటలో 41.6, సిర్పూర్(టి), వాంకిడి మండలాల్లో 41.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. సిరిసిల్ల, జగిత్యాల, ఆదిలా బాద్, నిజామాబాద్ జిల్లాల్లోనూ 40 డిగ్రీలపైన ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

# ఆడబిడ్డలను అక్రమ కేసులతో జైల్లో వేయడమేంటి..?

- ఇదేనా మీ ఇందిరమ్మ రాజ్యం
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ కేటీఆర్

**హైదరాబాద్,మార్చి17(వార్త వేదిక సూర్య):** ఆడబిడ్డలను అక్రమ కేసులతో జైల్లో వేయడమే ఇందిరమ్మ రాజ్యమా..? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులో అరెటసైన మహిళా జర్నలిస్టులు రేవతి,



తన్వి యాదవ్‌లను చంచల్‌గూడ జైల్లో మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మా రెడ్డి, ఎమ్మెల్సీలు నవీన్ కుమార్ రెడ్డి, డా.దాసోజు శ్రవణ్ తదితర బీఆర్ఎస్ సీనియర్ నేతలతో కలిసి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు.

మిగతా 2లో..

## తెలంగాణలో పిచ్చోడి చేతిలో రాయిలా పాలన

- మాపై నిందలు మోపినప్పుడు మేం ఎన్నో బాధలు పడ్డాం..
- మాకు కుటుంబాలు ఉన్నాయ్.. వారు గతంలో ఎన్నో బాధలు పడ్డారు
- రెవెన్యూను సాధించడంలో రేవంత్‌రెడ్డి ఘోర విఫలం
- రేవంత్‌రెడ్డి భాష జుగుప్సాకరం: అసెంబ్లీలో కేటీఆర్ ఫైర్



**హైదరాబాద్,మార్చి17(వార్త వేదిక సూర్య):** గతంలో రేవంత్‌రెడ్డి తన పట్ల చేసిన వ్యాఖ్యలపై మా కుటుంబాలు ఎంతగానో బాధపడ్డాయని, మాకు కుటుంబాలు ఉన్నాయనే విషయాన్ని మరిచి ఎన్నోసార్లూ ఇష్టారీతిన విషయాన్ని మాజీమంత్రి కేటీఆర్ గుర్తుచేశారు.

మిగతా 2లో..



## ఎంపిలకు రాష్ట్రపతి అల్పాహార విందు

- హాజరైన పలు రాష్ట్రాల ఎంపిలు

**న్యూఢిల్లీ,మార్చి17(వార్త వేదిక సూర్య):** ఆంధ్రప్రదేశ్‌తోపాటు పలు రాష్ట్రాల ఎంపీలకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అల్పాహార విందు ఇచ్చారు. సోమవారం రాష్ట్రపతి భవన్‌లో ఎంపీలకు అల్పాహార విందు ఇచ్చారు. ఈ విందులో పాల్గొన్న ఎంపీలందర్నీ కలిసి.. వారి వారి పార్లమెంట్ నియోజకవర్గ విశేషాలను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి స్పీకర్ ఓం బిర్లాతోపాటు- కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, జేపీ నడ్డా తదితరులు హాజరయ్యారు. అలాగే ఏపీ, కేరళ, కర్ణాటక, హర్యానాకు చెందిన ఎంపీలు ఈ అల్పాహార విందుకు విచ్చేశారు. ఈ అల్పాహార విందుకు ఆహ్వానించినందుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఎంపీలు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

## కోల్‌కతా హైకోర్టుకు వెళ్లవచ్చు

(మొదటి పేజీ తరువాయి)

దీనిపై దర్యాప్తు చేయించాలని కోల్‌కతా హైకోర్టును ఆశ్రయించేందుకు పిటిషనర్లకు అత్యున్నత న్యాయస్థానం అనుమతి ఇచ్చింది. సీజేఐ సంజీవ్ ఖన్నా సారథ్యంలోని ధర్మాసనం ఈ ఆదేశాలు ఇచ్చింది. ఈ దశలో తిరిగి దర్యాప్తు జరపాల్సిందిగా సీబీఐని ఆదేశించలేమని పేర్కొంది. బాధితురాలి కుటుంబ సభ్యుల తరఫున సీనియర్ అడ్వకేట్ కరుణ నుండి హాజరుకాగా, సీబీఐ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా హాజరయ్యారు. మెడికో హత్యాచారం కేసులో ప్రధాన నిందితుడు సంజయ్ రాయ్‌కు జనవరి 20న సీల్దా సెషన్స్ కోర్టు జీవిత ఖైదు విధించింది. అయితే మరికొందరి పాత్రను నిర్ధారించేందుకు సీబీఐ మరింత లోతైన దర్యాప్తు జరపాలని బాధితురాలి తల్లిదండ్రులు కోరుతున్నారు. ఈమేరకు సీబీఐను ఆదేశించాల్సిందిగా వారు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అయితే సీబీఐ తరఫు న్యాయవాది వాదన విన్న అనంతరం కోల్‌కతా హైకోర్టును ఆశ్రయించడం సముచితమని సుప్రీం ధర్మాసనం భావించింది. కాగా, హత్యాచార బాధితురాలి న్యాయం జరగాలని కోరుతూ ఈనెల మొదట్లో రెండు ర్యాలీలు కోల్‌కతాలో జరిగాయి. హత్యాచార ఘటన జరిగిన ఏడు నెలలైన సందర్భంగా ఈ ఘటనను ఖండిస్తూ పౌర సమాజాలు ర్యాలీలు చేపట్టారు. మార్చి 1న విద్యాశాఖ మంత్రి బ్రత్య బసు వాహనం ఢీకొనడంతో జాదవ్‌పూర్ క్యాంపస్ స్టూడెంట్ గాయపడిన ఘటనపై కూడా వీరు నిరసన తెలిపారు. ఆర్జీ కర్ మెడికో హత్యాచార ఘటనలో నిందితులందరినీ అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. సంజీవ్ రాయ్‌కు జీవితాంతం జైలులోనే ఉండాలని సీల్దా కోర్టు శిక్ష విధించగా, ఈ నేరంలో ప్రత్యక్షంగా కానీ పరోక్షంగా కానీ మరో ముగ్గురి ప్రమేయం ఉందని, వారిని కూడా అరెస్టు చేయాలని బాధితురాలి తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. తొలుత ఈ కేసుపై కోల్‌కతా పోలీసులు దర్యాప్తు చేపట్టగా ఆ తర్వాత కేసు దర్యాప్తును సీబీఐకి అప్పగించారు.

## గ్రీన్ కార్డ్ హోల్డర్లకు వేధింపులు

(మొదటి పేజీ తరువాయి)

లేస్తున్నారు. అక్రమ వలసదారులను యుద్ధప్రాతిపదికన తరిమేసిన ట్రంప్ ఇప్పుడు సీనియర్ గ్రీన్ కార్డ్ హోల్డర్స్‌పై ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. అమెరికన్ ఇమ్మిగ్రేషన్ అధికారులు గ్రీన్ కార్డు హోల్డర్స్‌పై గట్టి నిఘా పెట్టారు. ముఖ్యంగా ఇండియన్స్‌పై ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. గ్రీన్ కార్డులను అయిర్ పోర్టులో సబ్మిట్ చేసి వెళ్లాలంటూ ఆంక్షలు విధిస్తున్నట్లు సమాచారం. ఎయిర్ పోర్టులో గ్రీన్ కార్డులు సబ్మిట్ చేయకపోతే రాత్రంతా ఎయిర్ పోర్టులోనే నిర్బంధిస్తున్నట్లు సమాచారం. అయితే.. గ్రీన్ కార్డు హోల్డర్స్‌ని నిర్బంధించే అధికారం ఎయిర్‌పోర్టు అధికారులకు లేదని.. ఈ అంశంపై కోర్టుకెళ్లే హక్కు గ్రీన్ కార్డు హోల్డర్స్‌కి ఉందని.. ఇండియన్ ఎంబసీ అధికారులు అంటున్నారు. అమెరికా అధికారుల బెదిరింపులకు భయపడొద్దని.. గ్రీన్ కార్డులు ఎయిర్పోర్టులో సబ్మిట్ చేయాల్సిన అవసరం లేదని అంటున్నారు.

## ప్రభుత్వ తీరుకు నిరసనగా ఎఐఎం వాకౌట్

(మొదటి పేజీ తరువాయి)

కాదు. శాసనసభను నడపడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వడం లేదు. ప్రశ్నలు కూడా మార్చుతున్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఈ సభ నుంచి వాకౌట్ చేస్తున్నాం. ఇది గాంధీ భవన్ కాదు.. అసెంబ్లీ అనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి. అసెంబ్లీని అసెంబ్లీలా నడపండి.. గాంధీ భవన్‌లా కాదు అని ఎమ్మెల్యే ఓవైసీ సూచించారు.

## తెలంగాణ ప్రతినిధుల లేఖలకు ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

జారీ చేయడం.. టీటీడీ కూడా సిఫార్సు లేఖలకు అనుమతిస్తామని చెప్పినా.. అది కార్యరూపం దాల్చకపోవడంతో.. టీటీడీ అధికారులపై విమర్శలు పెరిగాయి.. ఈ నేపథ్యంలో.. తెలంగాణ ప్రజాప్రతినిధులకు శుభవార్త చెప్పింది టీటీడీ.. మార్చి 24వ తేదీ నుంచి తెలంగాణ ప్రజా ప్రతినిధులు సిఫార్సు లేఖలు స్వీకరించ బోతోంది అయితే, తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలపై సోమవారం, మంగళవారాల్లో బ్రేక్ దర్శనాలు కల్పించనున్నారు. ఇక, బుధవారం ,గురువారం రోజుల్లో తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలపై 300 రూపాయల ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్లను జారీ చేయనున్నట్టు తిరుమల తిరుపతి దేవస్థానం స్పష్టం చేసింది.

## ఆడబిడ్డలను అక్రమ కేసులతో జైల్లో వేయడమేంటి..?

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా కేటీ-ఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ చెప్పిన ఇందిరమ్మ రాజ్యం అంటే ప్రజలంతా అదేదో సంక్షేమ రాజ్యం అని భ్రమపడ్డారు. కేసీఆర్ కంటే ఎక్కువ సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందేమోనని అపోహ పడ్డారు. కానీ ఇవాళ రేవంత్ రెడ్డి ప్రభుత్వ వ్యవహార శైలిని చూస్తుంటే ఇందిరమ్మ రాజ్యం అంటే ఎమర్జెన్సీ రోజులని గుర్తు తెచ్చేలా ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం తమను మోసం చేసిందని ప్రజలు అంతా భావిస్తున్నారు. ఓపెన్‌గా మాట్లాడుకుంటున్నారు. 420 హామీలను ఇచ్చి తమని మోసం చేసి కాంగ్రెస్ గద్దెనెక్కిందని ప్రజలు తమ ఆక్రోశాన్ని వెలిబుచ్చుతున్నారని కేటీ-ఆర్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రికి అర్థం కావడానికి ఆయన మాట్లాడే బజారు భాషలోనే మాట్లాడితే బాగుంటు-ందని కొంతమంది సామాన్యులు కూడా అదే భాషను ఉపయోగిస్తున్నారు. రాహుల్ గాంధీ చెప్పిన మొహబ్బత్‌కి దుకాన్ ఇదేనా అని ఇవాళ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. జనం నిలదీస్తే.. ప్రజలు ప్రశ్నిస్తే జర్నలిస్టులపై ఉక్కు పాదం మోపుతారా? జర్నలిస్టులను జైలుకు పంపుతారా? ఒకరిద్దరు జర్న లిస్టులను కాదు పదుల సంఖ్యలో జర్నలిస్టులపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం అక్రమ కేసులు, దాడులతో వేధిస్తుంది. ప్రభుత్వం మీద ప్రజల్లో ఉన్న అసహనాన్ని చూపి స్తున్నందుకే యూట్యూబ్ జర్నలిస్టులపై రేవంత్ రెడ్డి అక్కసు వెళ్ళగక్కుతున్నారని కేటీ-ఆర్ మండిపడ్డారు. 6 గ్యారంటీ-లతోపాటు- ఏడో గ్యారెంటీ ప్రజాస్వామ్య మని పెద్ద పెద్ద మాటలు చెప్పిన రేవంత్ రెడ్డి, ప్రజలు గొంతు విప్పితే మాత్రం తట్టుకోలేకపోతున్నాడు. తన భార్యా పిల్లలను దూషి స్తున్నారని బాధపడుతున్న రేవంత్ రెడ్డి గతంలో మా మీద అవాకులు చెవాకులు మాట్లాడిన సంగతి మర్చి పోయారా? మా పిల్లల ప్రస్తావన తీసుకొచ్చినప్పుడు రేవంత్‌కు కుటు-ంబం గుర్తుకు రాలేదా? నువ్వు మాట్లాడితే మంచిది ఇంకొకరుమాట్లాడితే మంచిది కాదా..? రేవంత్ రెడ్డి ఇకనైనా బుద్ధి తెచ్చుకోవాలి. సిగ్గు తెచ్చుకోవాలి అని కేటీ-ఆర్ సూచించారు. బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇవాళ రేవతి, తన్వి యాదవ్‌లను కలిసి వారికి ధైర్యం చెప్పాం. వారి తరపున న్యాయపోరాటం చేస్తాం. జైల్లో పెడతామంటే భయపడడానికి ఇక్కడ ఎవరూ లేరు. మేమంతా ఉద్యమాల నుంచి వచ్చిన వాళ్ళం. జనం నుంచి వచ్చినవాళ్లం. కేసులకి బెదిరింపులకి భయపడే వాళ్ళంకాదు. రేపు రేవంత్ రెడ్డి కూడా ఇదే శాస్తి జరుగు తుంది. ఆయనకు వంతపడే వాళ్లకు కూడా జరుగుతుంది. రేవతి, తన్వి యాదవ్‌లకు జరిగిందే రేపు మిగితా జర్నలిస్టులకు కూడా జరగవచ్చు. ప్రజల ఆక్రోశాన్ని చూపించడమే వారు చేసిన తప్పా? అని కేటీఆర్ నిలదీశారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేసేదాకా కచ్చితంగా ప్రశ్నిస్తూనే ఉంటాం.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత తెలంగాణ అన్ని రంగాల్లో విఫలమైందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఒప్పుకున్నాడు. రూ.71 వేల కోట్ల ఆదాయం తగ్గిందని నిన్న స్టేషన్ ఘన్‌పూర్‌లో రేవంత్ రెడ్డి చెప్పిండు. రేవంత్ అసమర్థ విధానాల వల్లనే ఆదాయం తగ్గింది. తాము వచ్చాక తెలంగాణలో అన్ని రంగాలు చాలా బాగున్నాయి అని చెప్పుకున్న రేవంత్ రెడ్డి 71 వేల కోట్ల ఆదాయం ఎలా తగ్గిందో చెప్పాలి. తెలంగాణ రైజింగ్ కాదు తెలంగాణ ఈజ్ ఫాలింగ్ అని నిన్ననే ముఖ్యమంత్రి కన్ఫర్మ్ చేశారు. పిచ్చోడైన రేవంత్ రెడ్డి చేతిలో రాయిల తెలంగాణ మారింది. జర్నలిస్టులను జైల్లో పెడతామని నియంతృత్వ ధోరణితో వ్యవహరిస్తున్న రేవంత్ రెడ్డికి కాలమే సమాధానం చెబుతుంది. దయచేసి మీడియా గొంతు విప్పి రేవంత్ రెడ్డి అక్రమాలపై మాట్లాడాలి అని కేటీఆర్ పేర్కొన్నారు.

## తెలుగు వర్సిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరు

(మొదటి పేజీ తరువాయి)

పెట్టాలని రాష్ట్ర గత శాసనసభ సమావేశాల్లో సభ దృష్టికి వచ్చిందన్నారు. ఈ మేరకు తెలుగు వర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరును తొలగిస్తూ సురవరం ప్రతాప రెడ్డి పేరును పెడుతున్నట్లు చెప్పారు. తెలుగు రాష్ట్రాల్లో ఒకే పేరుపై యూనివర్సిటీలు, సంస్థలు ఉంటే పరిపాలనా పరమైన సమస్యలు ఉత్పన్న మయ్యే అవకాశ ముందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. దాన్ని పరిష్కరించేందుకే రాష్ట్రంలోని యూనివర్సిటీలు, సంస్థలకు తెలంగాణకు సంబంధించిన పేర్లు పెడుతున్నా మని చెప్పారు. శాసనసభలో ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్, తెలుగు వర్సిటీ పేరు మార్పు తదితర బిల్లులు ప్రవేశపెట్టిన నేపథ్యంలో సీఎం మాట్లాడారు. చర్లపల్లి రైల్వే టెర్మినల్‌కు పొట్టి శ్రీరాములు పేరు పెట్టాలని కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదిస్తున్నట్లు చెప్పారు. పేరు మార్చినంత మాత్రాన పొట్టి శ్రీరాములు త్యాగాలను తక్కువగా చూడటం లేదన్నారు. ఆయన ప్రాణత్యాగాలను మనం స్మరించుకోవాలన్నారు. పొట్టి శ్రీరాములు వర్సిటీ పేరు మార్చడం ఎవరికీ వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. పొట్టి శ్రీరాములు వర్సిటీ ఏపీలో కొనసాగుతోందన్నారు. తెలంగాణ వచ్చాక అనేక వర్సిటీలకు పేర్లు మార్చుకున్నామని చెప్పారు. తెలంగాణ కోసం పోరాటం చేసిన గొప్ప వ్యక్తులను స్మరించకోవడం ఎంతో అవసరమన్నారు. తెలంగాణ వచ్చాక ఆర్టీసీ, పబ్లిక్ సర్వీస్ కమిషన్ పేర్లు మార్చుకున్నామని చెప్పారు. కొన్ని వర్సిటీలకు ప్రొఫెసర్ జయశంకర్, కొండా లక్ష్మణ్ బాపూజీ, పీవీ నరసింహా రావు పేర్లు పెట్టుకున్నామని తెలిపారు. అదే ఒరవడిలో తెలుగు వర్సిటీ పేరును మారుస్తున్నామ న్నామని స్పష్టం చేశారు. ప్రభుత్వ నిర్ణయం ఒక వ్యక్తి కోసమో.. ఒక కులం కోసమో కాదన్నారు. సురవరం ప్రతాప్‌రెడ్డి తెలంగాణకు గొప్ప సేవ చేశారని గుర్తు చేశారు. నిజాంకు వ్యతిరేకంగా సురవరం ప్రతాప్‌రెడ్డి పోరాడారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పరిపాలనలో భాగంగా కొన్ని పాలనా పరమైన నిర్ణయాలు తీసుకున్నామని తెలిపారు. రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసిన వారిని స్మరించుకుని వారి పేర్లు పెట్టుకున్నామని చెప్పారు. రాష్ట్ర పునర్విభజన తరువాత గత పదేళ్లుగా ఈ పక్రియ కొనసాగుతోందన్నారు. కొన్ని వర్గాలకు కొందరు అపోహలు కలిగించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శిం చారు. కేంద్ర పదవుల్లో ఉన్నవారు కూడా ఇలా చేయడం సమంజసం కాదన్నారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి కాళోజీ పేరు పెట్టుకున్నామని.. ఇది ఎన్టీఆర్‌ను అగౌరవపరిచినట్టు కాదు అని తెలిపారు. ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ యూనివర్సిటీకి ప్రొఫెసర్ జయశంకర్ పేరు పెట్టుకున్నామని చెప్పారు. వైఎస్ పేరుతో ఉన్న హార్టికల్చర్ యూనివర్సిటీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టుకున్నామన్నారు. వెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీకి పీవీ పేరును పెట్టుకున్నామన్నారు. ఇందులో భాగంగానే పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాప్ రెడ్డి పేరు పెట్టుకున్నామని చెప్పారు. ఏపీలో ఆ పాత పేర్లతో కొనసాగుతున్న యూనివర్సిటీలకు తెలంగాణలో పేర్లు మార్చుకున్నామన్నారు. ఒకే పేరుతో రెండు యూనివర్సిటీలు ఉంటే పరిపాలనలో గందరగోళం ఉంటుందన్నారు. అందుకే తెలంగాణ రాష్ట్రంలోని యూనివర్సిటీ లకు, సంస్థలకు తెలంగాణ పేర్లు పెటు కుంటున్నామని వెల్లడించారు. అంతే కానీ వ్యక్తులను అగౌరవ పరిచేందుకు కాదని స్పష్టత ఇచ్చారు. విశాల ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలకు బాధ్యతాయుత పదవుల్లో ఉన్నవారు కులాన్ని ఆపాదిస్తున్నారని మండిపడ్డారు. కుల, మత ప్రాతిపదికన విభజించి రాజకీయ ప్రయోజనాలు పొందాలను కుంటే అది తప్పని అన్నారు. గుజరాత్‌లో సర్దార్ వల్లభాయ్ పటేల్ పేరుతో ఉన్న స్టేడియం పేరు తొలగించి ప్రధాని మోదీ పేరు పెట్టారన్నారు. తాము అలాంటి తప్పిదాలు చేయలేదని.. చేయమని స్పష్టం చేశారు. చర్లపల్లి రైల్వే టెర్మినల్‌కు పొట్టి శ్రీరాములు పేరు పెట్టుకుందా మన్నారు. చిత్తశుద్ధి ఉంటే కిషన్ రెడ్డి, బండి సంజయ్ కేంద్రం నుంచి అనుమతులు తీసుకురావాలని అన్నారు. బల్కంపేట నేచర్ క్యూర్ హాస్పిటల్‌కు రోశయ్య పేరు పెట్టుకుందామన్నారు. రోశయ్య సేవలను కీర్తించుకునేలా అక్కడ వారి విగ్రహాన్ని ఆవిష్కరించుకుందామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

'తెలంగాణ సమాజానికి సురవరం ఎంతో సేవ చేశారు. గోల్కొండ పత్రికను సురవరం నడిపారు. నిజాంకు వ్యతిరేకంగా పోరాడారు. పొట్టి శ్రీరాములు వర్సిటీ పేరు మార్చడం ఎవరికీ వ్యతిరేకం కాదు. దివంగత మాజీ సీఎం రోశయ్య, ఆర్యవైశ్య సమాజం పట్ల ప్రభుత్వానికి అపారమైన గౌరవం, నమ్మకం, విశ్వాసం ఉంది. కులం, మతం పేరుతో రాజకీయ ప్రయోజనాలు పొందాలను కోవడం సరికాదు.

బల్కంపేట్‌లో నేచర్ క్యూర్ ఆస్పత్రికి రోశయ్య పేరు పెడతాం. ఆయన సుదీర్ఘ అనుభవం గల నేత. గవర్నర్‌గా, సీఎంగా ఎన్నో సేవలందించారు. నేచర్‌క్యూర్ ఆస్పత్రి సమీపంలో రోశయ్య విగ్రహం నెలకొల్పి అధికారికంగా జయంతి, వర్ధంతి కార్యక్రమాలు నిర్వహిస్తాం' అని సీఎం ప్రకటించారు. పొట్టి శ్రీరాములు తెలుగు వర్సిటీ పేరు మార్పు బిల్లుకు శాసనసభ ఆమోదం తెలిపింది. సురవరం ప్రతాప్‌రెడ్డి తెలుగు యూనివర్సిటీగా పేరు మార్చారు. విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్ భౌగోళిక ప్రాంతంలో ఉన్నవి ఆంధ్రకు, తెలంగాణలో ఉన్నవి తెలంగాణకు కేటాయించడం జరిగిం దని, అందులో భాగంగా పేర్లు మార్చుకోవడం జరుగు తోందని చెప్పారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఆంధ్రకు వెళ్లిందని, తెలంగాణ హెల్త్ యూనివర్సిటీకి కాళోజీ పేరు పెట్టుకోవడం జరిగిందని అన్నారు. దీనికి అర్థం ఎన్టీఆర్ పై గౌరవం లేనట్లు కాదని గుర్తు చేశారు. అదే కోణంలో తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టుకోవడం సముచితం అని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. తెలుగు యూనివర్సిటీకి ఆంధ్రాలో అదే పేరు కొనసాగుతోంది. కానీ తెలంగాణలో కొత్త నామకరణం చేయడం జరిగిందని అన్నారు. సురవరం ప్రతాపరెడ్డి సేవలను గుర్తించుకోవాల్సిన అవసరం ఉందని, తెలంగాణకు అసలు భాషనే లేదు అన్న సందర్భంలో గోల్కొండ పత్రిక ప్రారంభించి కవులను ఏకథాటిపైకి తెచ్చి నడిపించారని గుర్తు చేశారు. తెలంగాణ సాయుధ పోరాటంలో సురవరం సేవ మరువలేనిదని అందుకే ఆయన పేరును తెలుగు యూనివర్సిటీకి పెట్టడం సముచితం అని అన్నారు.

## ఒకప్పుడు ఉద్యోగాల కోసం ధర్నాలు

(మొదటి పేజీ తరువాయి)

ధర్నాలు జరిగేవి.. కానీ ఇప్పుడు నోటిఫికేషన్ల మధ్య కొంత గ్యాప్ ఇవ్వడంటూ ధర్నాలు జరిగే రోజులు వచ్చాయని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలోని యువతకు ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాలతో పాటు స్వయం ఉపాధి కల్పించడంపై దృష్టి సారించామని ఆయన తెలిపారు. ఇందులో భాగంగానే రాజీవ్ యువ వికాసం స్కీమ్ ప్రారంభించామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగ యువత కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. అసెంబ్లీ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, జూపల్లి, ఎమ్మెల్యేలు కూనంనేని, అక్బరుద్దీన్ ఓవైసీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కార్పొరేషన్ల ద్వారా పథకాలు ప్రకటించారు కానీ నిధులు ఇవ్వలేదు.. స్కీములు అమలు చేయలేదని విమర్శించారు. జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాల భర్తీ జరగాలని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారని అన్నారు. గత దశాబ్ద కాలంలో రాష్ట్రంలో గ్రూప్ 1 పోస్టుల భర్తీ జరగలేదని.. కానీ మేం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే గ్రూప్ 1 పరీక్ష నిర్వహించి ఫలితాలు విడుదల చేశామని పేర్కొన్నారు. టీ-జీపీఎస్ నుంచి ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇస్తున్నామన్నారు. యువతకు ఓ వైపు ఉద్యోగాలు కల్పిస్తూనే.. మరోవైపు స్వయం ఉపాధికి ప్రాధాన్యమిస్తున్నామని చెప్పారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ స్వయం ఉపాధికి ఒక్క పథకం కూడా అమలు చేయలేదని మండిపడ్డారు.

రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు సెల్ఫ్ ఎంఎలాయి మెంట్ కోసమే రాజీవ్ యువ వికాసం పథకం తీసుకొచ్చామని తెలిపారు. ఇప్పటి వరకు ఎక్కడా ఒకేసారి 5 లక్షల మంది యువతకు రూ.6 వేల కోట్ల రుణాలివ్వలేదన్నారు. రాజీవ్ యువ వికాసం స్కీమ్ ప్రారంభోత్సవ తేదీ నుంచి యువతకు రుణాలు మంజూరు చేసే వరకు పక్కాగా తేదీలు ప్రకటించామని అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం (జూన్ 2) రోజున 5 లక్షల మంది యువతకు రుణాలిస్తామని తెలిపారు. రాష్ట్ర యువత భవిష్యత్ కోసమే రాజీవ్ యువ వికాసం స్కీమ్ అని పునరుద్ఘాటించారు.

## పురుడు పోసుకున్న రాజీవ్ యువవికాసం

(మొదటి పేజీ తరువాయి)

ఖర్చులను తగ్గించుకుంటూ అప్పులు చెల్లిస్తున్నాం. ఒక్క ఇసుక విక్రయంలోనే రోజువారీ ఆదాయం రూ.3 కోట్లు పెరిగిందని వివరించారు. రాష్ట్రంలో జీఎస్టీ వసూళ్లలో 17 శాతం పెరుగుదల నమోదైంది. ధరల పెరుగుదలను నియంత్రించడంలో తెలంగాణ దేశంలోనే నంబర్ వన్‌గా ఉందని సిఎం అన్నారు. నాకు పరిపాలనపై పట్టు రాలేదని కొందరు అంటున్నారు. మంత్రివర్గం నుంచి మంత్రులను తొలగిస్తేనే.. పట్టు ఉన్నట్లా? అధికారులను తొలగించి, బదిలీలు చేస్తేనే పాలనపై పట్టు- సాధించినట్లు అవుతుందా?ఎలాంటి ఆరోపణలు లేకుండా ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తున్నాం.

ప్రభుత్వ పథకాల్లో పారదర్శకంగా వ్యవహరించాలని మా ఎమ్మెల్యేలకు.. అసలైన అర్హులకు పథకాలు తప్పకుండా వర్తింపజేయాలని అధికారులకు చెబుతున్నాను. అన్నింటినీ సవ్యంగా సరిదిద్దుకుంటూ ముందుకు వెళ్లడమే నా విధానం. అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వంపై నమ్మకం కలిగించడమే మా లక్ష్యం అని సీఎం అన్నారు.

డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తూనే స్వయం ఉపాధి కల్పించాలనేదే ప్రభుత్వ లక్ష్యం. యువ వికాసం పథకాన్ని ఉపయోగించుకొని యువత ఉపాధి కల్పించుకోవాలి. ఉద్యోగాలు లభించక గ్రామీణ యువత ఇబ్బందులు ఎదుర్కొంటోంది. యువ వికాసం పథకాన్ని గ్రామీణ యువత సద్వినియోగం చేసుకోవాలి. ఏడాది వ్యవధిలోనే గ్రూప్-1 పరీక్షలు నిర్వహించి ఫలితాలు కూడా ఇచ్చాం. రాష్ట్రంలో ఒకప్పుడు ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలని ధర్నాలు జరిగేవి. ఇప్పుడు నోటిఫికేషన్ల మధ్య కొంత గ్యాప్ ఇవ్వాలని ధర్నాలు జరిగే రోజులొచ్చాయి. యువతకు ప్రభుత్వ, ప్రైవేటు- ఉద్యోగాల కల్పనతో పాటు- స్వయం ఉపాధిపైనా రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించిందని భట్టి అన్నారు. రాజీవ్ యువ వికాసం' పథకంలో భాగంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ- నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయం చేయనుంది. యువ వికాసానికి ఇవాళ్టి నుంచి ఏప్రిల్ 4 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఏప్రిల్ 6 నుంచి మే 30 వరకు లబ్ధిదారుల ఎంపిక, యూనిట్ల కేటాయింపు పక్రియ ఉంటుంది.ఎన్నికల వేళ ఇచ్చిన హామీల్లో ఒక్కో హామీని నెరవేరుస్తూ వస్తోంది కాంగ్రెస్ ప్రభుత్వం. ఆరు హామీల్లో భాగంగా ఇప్పటికే కొన్ని పథకాలు ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వం.. తాజాగా సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా మరో పథకాన్ని ప్రారంభించారు. సోమవారం నాడు.. తెలంగాణలో రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారంభించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ స్కీమ్‌ను లాంఛనంగా ప్రారంభించారు. అసెంబ్లీ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో రాజీవ్ యువ వికాసం పథకాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్

చైర్మన్‌లు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగ యువత కోసం ఈ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చింది. ఈ పథకం ద్వారా 5 లక్షల మందికి రూ. 6 వేల కోట్ల రాయితీ రుణాలు మంజూరు చేయనున్నారు. ఒక్కో లబ్ధిదారుడికి రూ. 4 లక్షల వరకు రుణం మంజూరు చేయనున్నారు. 60 నుంచి 80 శాతం వరకు రాయితీతో ఈ రుణాలు మంజూరు చేయనున్నారు. ఏప్రిల్ 5వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఏప్రిల్ 6వ తేదీ నుంచి మే 31వ తేదీ వరకు దరఖాస్తుల పరిశీలన జరుగుతుంది. జూన్ 2వ తేదీన రాయితీ రుణాలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయనుంది. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజున రుణాలు మంజూరు చేయనుంది ప్రభుత్వం. 5 లక్షల మంది యువతకు రూ 6 వేల కోట్లు- ఇవ్వనుంది ప్రభుత్వం. రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేస్తే.. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి సగటు-న 4,200 మందికి లబ్ధి చేకూరుతుందని ప్రభుత్వ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

## బీసీ రిజర్వేషన్ బిల్లు కోసం కేంద్రంపై ఒత్తిడి

(మొదటి పేజీ తరువాయి)

వెళ్దామని ఆయన అన్ని పార్టీలకు పిలుపు నిచ్చారు. అసెంబ్లీలో బిసి, ఎస్సీ రిజర్వేషన్లపై చర్చ సందర్భంగా సిఎం మాట్లాడారు. ఆ క్రమంలో ప్రధాని మోదీ అపాయింట్‌మెంట్ ఇప్పించాలని కేంద్ర మంత్రులు జి.కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఆ క్రమంలో తాము రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ సైతం తీసుకుంటామన్నారు.

ఇక బీఆర్ఎస్ అధ్యక్షుడు, తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ సైతం కలిసి రావాలని కోరుతున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. వివాదాలకు తావు లేకుండా బలహీన వర్గాలకు న్యాయం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. అసెంబ్లీలో ఆమోదానికి బీసీ రిజర్వేషన్ బిల్లు వచ్చింది. ఈ బిల్లు ఆమోదం కోసం చర్చ జరిగింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లా డుతూ 42 శాతానికి బీసీ రిజర్వేషన్లు పెంచాలని నిర్ణయించి.. ఈ బిల్లు పెట్టామని పేర్కొన్నారు. అలాగే రాజకీయంగానూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామన్నారు. బీసీలకు రిజర్వేషన్లపై పార్టీలకతీతంగా ఐక్యంగా ఉన్నారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. 1979లోనే ఈ రిజర్వేషన్ల కోసం మండల్ కమిషన్ వేశారని గుర్తు చేశారు. మండల్ కమిషన్‌తోనే బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత అని ఆయన గుర్తు చేశారు.

తెలంగాణ శాసనసభలో కీలక బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. రాష్ట్రంలో సామాజిక వర్గాల సంక్షేమాన్ని కాంక్షిస్తూ ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో పాటు- దేవాదాయ చట్ట సవరణ బిల్లులను ప్రభుత్వం సభ ముందుకు తీసుకొచ్చింది. బీసీ రిజర్వేషన్ల బిల్లుకు భారాస సంపూర్ణ మద్దతు ఇస్తుందని మాజీ మంత్రి, ఆ పార్టీ ఎమ్మెల్యే హరీశ్‌రావు తెలిపారు. బీసీలకు విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చినప్పుడు, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల ఫలాలు అందినప్పుడే బీసీలు సంతోషిస్తారని అన్నారు. ఈ అంశంపై శాసనసభలో ఏకగ్రీవ తీర్మానానికి, పార్లమెంట్‌లో పోరాటానికి భారాస కలిసి వస్తుందన్నారు. బీసీ రిజర్వేషన్ల బిల్లుకు ఏకగ్రీవంగా మద్దతు తెలుపుతూ ఓటేస్తామని చెప్పారు. బిల్లుపై రాహుల్ గాంధీ పార్లమెంట్‌లో ఒత్తిడి తీసుకురావాలని హరీశ్‌రావు కోరారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును మంత్రి దామోదర రాజనర్సింహ, బీసీ రిజర్వేషన్ల బిల్లును మంత్రి పొన్నం ప్రభాకర్ సభలో ప్రవేశపెట్టారు. దేవాదాయ చట్టసవరణ బిల్లును మంత్రి కొండా సురేఖ శాసనసభ ముందుకు తీసుకొచ్చారు. వీటితో పాటు- తెలుగు యూనివర్సిటీ-కి సురవరం ప్రతాప్‌రెడ్డి పేరు పెట్టే బిల్లును ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఆ తర్వాత వీటిపై పలువురు సభ్యులు మాట్లాడారు. అనంతరం ఈ బిల్లులు సభ ఆమోదం పొందినట్లు- స్పీకర్ ప్రసాద్‌కుమార్ ప్రకటించారు.

## తెలంగాణలో పిచ్చోడి చేతిలో రాయిలా పాలన

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ రాష్ట్రం పిచ్చోడి చేతిలో రాయి మాదిరి తయారైందని ఘాటువ్యాఖ్యలు చేశారు. సోమవారం మీడియాతో నిర్వహించి చిట్‌చాట్‌లో కేటీఆర్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి టార్గెట్‌గా పలు కామెంట్స్ చేశారు. రేవంత్ రెడ్డి అప్రూవర్‌గా మారి.. తన పాలన అట్టర్ ఫ్లాప్ అని తానే చెప్పారన్నారు. 71 వేల కోట్లు రెవెన్యూ తీసుకురాలేమని రేవంత్ ఒప్పుకున్నారన్నారు. 2014లో రేవంత్ లాంటి మూర్ఖుడు సీఎం అయి ఉంటే.. తెలంగాణ వెనక్కి పోతుందన్న సమైఖ్యాంధ్రనేతల మాటలు నిజం అయ్యేవన్నారు. 'కుటుంబాలు మాకు లేవా.. పిల్లలు మాకు లేరా? రేవంత్‌కే ఉన్నారా? నాకు అడ్డమైనవారితో లింకులు పెట్టిన నాడు.. మా కుటుంబాలు బాధ పడలేదా? ఢిల్లీలో రేవంత్ రెడ్డి దూకిన గోడలు, హైదరాబాద్‌లో దాటిన రేఖలు, వాణిలు బయట పెట్టాలా? పిచ్చి పనులకు చేస్తున్నారు కాబట్టే.. సీఎంను ప్రజలు తిడుతున్నారు.. దానికి ఎవరు ఏం చేస్తారు? నిండు సభలో బట్టలు విప్పి కొడాతమని రేవంత్ బజారు భాష మాట్లాడారు' అంటూ ఫైర్ అయ్యారు. మెదటి ఏడాదిలో రేవంత్ రెడ్డికి పాస్ మార్కులు కూడా రాలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని రేవంత్ ఒప్పుకున్నారన్నారు. సంపద సష్టించే జ్ఞానం, తెలివి రేవంత్ రెడ్డికి లేదని విమర్శించారు. రాష్ట్రాన్ని క్యాన్సర్ రోగితో పోల్చితే.. తెలంగాణ పెరుగుతుందా అని ప్రశ్నించారు. కేంద్రంతో సఖ్యతగా ఉండి.. నిధులు సాధిస్తానని ఎంత తెచ్చారని నిలదీశారు. కేసీఆర్‌పై కోపంతో.. రైతులను గోస పెడుతున్నారని ఫైర్ అయ్యారు. గాసిప్స్ బంద్ చేసి.. రేవంత్ రెడ్డి గవర్నరెన్స్‌పై దృష్టి పెట్టాలని హితవు పలికారు. పదిహేనేళ్ళగా రేవంత్ రెడ్డికి జూబ్లీహిల్స్‌లో పత్తాలు ఆడేవారితో గాసిప్స్ నడపటం అలవాటంటూ ఎద్దేవా చేశారు. రాష్ట్ర బడ్జెట్ గురించి చెప్పమంటే.. సీఎం ఢిల్లీకి పంపే మూటల లెక్కలు చెప్తున్నారన్నారు. ఖర్గే, రాహుల్, ప్రియాంకగాంధీ, కేసీ వేణు గోపాల్‌కు డబ్బులు పంపే పనిలో రేవంత్ బిజీ అంటూ వ్యాఖ్యలు చేశారు. బీజేపీ, కాంగ్రెస్ నేతల రహస్య సమావేశాలపై రాజాసింగ్ చేసిన కామెంట్స్‌ను ఎందుకు ఖండించటం లేదని ప్రశ్నించారు. రాజాసింగ్‌ను సస్పెండ్ చేసే దమ్ము బీజేపీకి ఉందా అని అడిగారు. సోషల్ మీడియా ప్రపంచవ్యాప్తంగా ఉన్న వ్యవస్థ అని.. అమెరికాలో ఉన్నవాడు కామెంట్ పెడితే.. ఎలా శిక్షిస్తారు? రేవంత్ చెప్పాల న్నారు. సాగర్ సొసైటీలో ఎంత సమయం గడిపేవాడో కూడా తెలుసన్నారు. ఇప్పటకీ సెల్ఫ్ డ్రైవింగ్ చేసుకుంటూ.. ఉదయ 5 గంటలకు మైహెూం బూజాకు రేవంత్ రెడ్డి వెళ్తున్నారన్నారు. బీజేపీ నేతల బాగోతాలు కూడా తన దగ్గర ఉన్నాయన్నారు. పదేళ్ళు అధికారంలోకి ఉన్న తమకు ఎవరు ఎంటో అన్నీ తెలుసన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీలో ఆందోళన అవుతుంటే.. రాహుల్ గాంధీ ఎందుకు స్పందించటం లేదని ప్రశ్నించారు. ఫార్ములా ఈరేసింగ్ కేసును రేవంత్ వదిలిపెట్టినా తాను వదిలిపెట్టేది లేదన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక.. ఈ రేసింగ్ ఏకపక్ష రద్దుపై విచారణ జరుపుతామన్నారు. ఒలంపిక్స్ నిర్వహణపై ఎంత ఖర్చు అవుతందో రేవంత్‌కు తెలుసా అని అన్నారు. రాష్ట్రాన్ని క్యాన్సర్ రోగితో పోల్చిన సన్నాసికి ఒలంపిక్స్ కావాలా అంటూ మండిపడ్డారు. ఎంఐఎం విషయంలో తాము కూడా తప్పు చేశామన్నారు. ఎంఐఎంకు ఉన్న సంఖ్యా బలమెంత? అక్బరుద్దీన్‌కు ఇస్తోన్న సమయం ఎంత అని ప్రశ్నించారు. అక్బర్ స్పీచ్‌ను పది నిమిషాల్లో క్లోజ్ చేయాలన్నారు. మళ్ళీ అధికారంలోకి వచ్చి...ఈసారి తామేంటో ఎంఐఎంకు చూపిస్తామని హెచ్చరించారు. పదేళ్ళు అధికారంలో ఉండగా.. అక్బరుద్దీన్ తీరును గమనించినట్లు తెలిపారు. అలగటం.. ఏదొక పని చేపించుకోవటం ఆయన నైజమన్నారు. వాళ్ళ పని అయిపోయిందని కాంగ్రెస్ సీనియర్ నేతలే చెప్తున్నారన్నారు. ప్రత్యామ్నాయం బీఆర్ఎస్ అని.. మంత్రులే చెప్తున్నారన్నారు. అందాల పోటీలు పెట్టి.. ఏం సాధించాలనుకుంటున్నారో రేవంత్ చెప్పాలన్నారు. రైతులకు ఇవ్వటానికి లేని డబ్బులు.. అందాల పోటీలకు ఎక్కడవి అని ప్రశ్నించారు. ఫార్ములా ఈ రేసింగ్ నిర్వహిస్తే ఎలా తప్పు అంటూ కేటీఆర్ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

వార్తా వేదిక సూర్య దినపత్రికలో పదవి విరమణ, పుట్టినరోజు, ప్రకటనల కోసం
బహిరంగ ప్రకటనలు వ్యాపార ప్రకటనలు ఉద్యోగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు
కోసం ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు. 99853 89183, 95420 92183

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



# రంగారెడ్డి జిల్లా రైతుల త్యాగమే పరిశ్రమలు రాక

- నూతన వ్యవసాయ పద్ధతులను కర్షకలోకానికి పరిచయం చేయాలి
- ఒకేదఫాలో రూ.2లక్షల రుణమాఫీపై బిఆర్ఎస్ బీజేపీ దుష్ప్రచారం
- వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక వర్గ ప్రమాణస్వీకారంలో మంత్రి శ్రీధర్ బాబు
- మార్కెట్ కమిటీలో అన్ని కులాలకు ప్రాధాన్యం ఇచ్చాం కాంగ్రెస్ నేత కేఎల్ఆర్



మహేశ్వరం,(వార్త వేదిక సూర్య): రైతులకు ఒకేదఫాలో రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి,దేనని రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి, ఐటీ శాఖామాత్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఇవాళ మహేశ్వరం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలక వర్గ ప్రమాణస్వీకారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... బీఆర్ఎస్, బీజేపీ సోషల్ మీడియా దుష్ప్రచారంపై తీవ్రంగా మండిపడ్డారు.

ఏక కాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేస్తే కళ్లులేని కబోదిళ్లా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యవసాయం ఆధారిత కొత్త పరిశ్రమలకు సీఎం రేవంత్ రెడ్డి, ప్రాధాన్యం ఇస్తున్నారని మంత్రి చెప్పారు. కొత్త పరిశ్రమలకు రంగారెడ్డి జిల్లా అన్నదాతల భూముల త్యాగమే ఇక్కడి అభివృద్ధికి నిదర్శనమన్నారు.

ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, మాట్లాడుతూ.... వ్యవసాయ మార్కెట్ కమిటీలో అన్ని వర్గాలకు, కులాలకు ప్రాధాన్యం ఇచ్చామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అధిక ప్రాధాన్యం ఇచ్చామని కేఎల్ఆర్ చెప్పారు. రంగారెడ్డి జిల్లా రైతుల త్యాగమే నేటి యువతకు కొత్త ఉద్యోగ అవకాశాలు అన్నారు. కొత్తకమిటీ కర్షకలోకానికి మంచి చేయాలని, అవగాహన పెంచాలని రైతుబిడ్డ లక్ష్మారెడ్డి చెప్పారు. అంతకు ముందు తుక్కుగూడలో మంత్రి శ్రీధర్ బాబు, మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్‌కు ఘన స్వాగతం లభించింది. మహేశ్వరం పట్టణంలో స్వాగత తోరణం, కాంగ్రెస్ జెండాలు, వాహనశ్రేణితో భారీస్వాగతం పలి కారు. ఈ కార్యక్రమంలో పట్నం మహేందర్ రెడ్డి చల్లా నరసింహారెడ్డి, తీగల అనిత రెడ్డి, తో కలిసి మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ నాయక్, వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య, ప్రమాణ స్వీకార సంఘం మార్కెట్ కమిటీ పాల్గొన్న తీగల అనిత హరినాథ్ రెడ్డి, వత్తుల రఘుపతి ,మహిళా అధ్యక్షురాలు సమత, మహేశ్వరం గ్రామ శాఖ అధ్యక్షుడు, బంగారు గల లాజర్, సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






## మేడిపల్లిలో 11 మందితో సొసైటీ రిజిస్ట్రేషన్

మొయినాబాద్ మార్చ్ 17 (వార్తా వేదిక సూర్య): చేపలు పట్టే సభ్యులందరూ సొసైటీ కమిటీలో ఉన్నప్పుడు సమస్యలను పరిష్కరించకేందుకు అవకాశం ఉంటుందని మచ్చ పారిశ్రామిక సహకార సంఘం ప్రమోటర్ల శివరాములు అన్నారు మండల పరిధిలోని మేడిపల్లి గ్రామానికి సంబంధించిన కుమ్మరి కుంట ఎర్రగుంట ఊరు ముందు ఉన్న చెరువు ఈ చెరువులను కలుపుకొని మచ్చ పారిశ్రామిక సంఘం లో 11 మంది సభ్యులతో సొసైటీ రిజిస్ట్రేషన్ నిర్వహించారు అదేవిధంగా మేడిపల్లి గ్రామంలో ముదిరాజులు అధికంగా ఉన్న నూతన మార్కెటింగ్ సొసైటీ చీప్ ప్రమోటర్ కావలి జంగయ్య 48 మంది సభ్యులతో మార్కెటింగ్ సొసైటీ ఏర్పాటు చేసుకొని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కోపరేషన్ సొసైటీ అధికారి పూర్ణిమ చేతుల మీదుగా గ్రామానికి సంబంధించిన చెరువులు, గుంటలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు పొందడం జరిగింది ఈ సందర్భంగా చిలుకూరు శ్రీరాములు ఆధ్వర్యంలో మండలంలోని ఆరు గ్రామాల సొసైటీలను ఏర్పాటు చేసుకోవడం సంతోషమన్నారు దాంతోపాటు ఉచిత చేప పిల్లలు మొయినాబాద్ మండలంలోని సొసైటీలు లేని గ్రామాలకు కూడా చేప పిల్లలు ఇవ్వడం జరుగుతుందని సూచించారు. మేడిపల్లి గ్రామంలో రెండు సొసైటీలు రిజిస్ట్రేషన్ చేయించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి గ్రామ యువకులు సభ్యులు పాల్గొన్నారు.

## బౌద్ధనగర్ డివిజన్ లోనాలా బ్లాకేజీని పరిశీలించిన కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్

సికింద్రాబాద్, మార్చి 17(వార్త వేదిక సూర్య): బౌద్ధనగర్ డివిజన్ ఎఆర్ కె నగర్ లోని స్థానిక కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్ ,డిసి సుభాష్, అధికారులతో కలిసి సోమవారం నాలా బ్లాకేకేజీ పరిశీలించారు. అందులో చెత్త మరియు తెరమోకోల్ ని గమనించారు.తెరమోకోల్ ఎక్కడ నుంచి వస్తుందో ఆ షాప్ కీ నోటీసు ఇవ్వమని అధికారులకి ఆదేశం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా




కార్పొరేటర్ మాట్లాడుతూ... ప్రజలకి ఏవిధంగా ఇబ్బంది లేకుండా క్లీనింగ్ పనులను వేగవంతం చేయాలని అధికారులకి చెప్పడం జరిగింది. ఆమె వెంట జాలసాయి యాదవ్ స్థానిక నేతలు ఉన్నారు.

## ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.18వేలు ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలి

### తహసీల్దారు కార్యాలయం ఎదుట ఆశ వర్కర్ల ధర్నా

పెద్ద శంకరంపేట్,(వార్త వేదిక సూర్య): అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.18వేలు ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలని కోరుతూ సోమవారం పెద్ద శంకరంపేట తహసీల్దారు కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశ వర్కర్లు ధర్నా నిర్వహించి ఉప తహసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్లు మాట్లడుతూ.. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.18వేలు-లు ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలని ప్రమోషన్, పిఎఫ్, ఈఎస్ఐ,ఉద్యోగ భద్రత తదితర సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం ఐఏఎస్ ఆఫీసర్ ఆధ్వర్యంలో కమిటీ వేస్తామని వేసిన కమిటీ ఆశాల సమస్యలను పరిశీలించి ప్రభుత్వానికి తగిన



ప్రతిపాదనలు పంపే విధంగా చర్యలు తీసుకుంటామని హామీనిచ్చి కాలయాపన చేస్తున్నారని విమర్శించారు.అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో ఆశా వర్కర్లకు వేతనాలు పెంచుతామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీనిచ్చిందని గుర్తు చేశారు. రూ.50 లక్షల ఇన్సూరెన్స్ ఇస్తామని, మరణిస్తే మట్టి ఖర్చులు రూ.50 వేలు ఇస్తామని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, సెలవులు ఇస్తామని, టార్గెట్స్ రద్దు చేస్తామని నిర్దిష్టమైన హామీలు ఇచ్చి అమలు చేయడం లేదని అన్నారు.ఆషాలతో స్పూటం డబ్బాలు మోయటం రద్దు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన కింది స్థాయి అధికారులు అమలు చేయడం లేదని విమర్శించారు.ఈ బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఆశాలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి ఫిక్స్ వేతనం రూ,18 వేలు వెంటనే అమలు చేసి ఉద్యోగ భద్రత, పిఎఫ్ ,ఈఎస్ఐ అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఈ పోరాటాలు మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో నాయకులు మహేష్ ఆశ వర్కర్లు సౌందర్య..లక్ష్మి నాగమణి.. శిల్ప పద్మాబాయి ..మంజుల గంగమని ..సుశీల.. మౌనిక..పద్మిని బాయి.. యాదమ్మ..తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధిని ఆర్థికంగా అభివృద్ధి చేసుకోవాలి

### - కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఇంచార్జ్ బీమ్ భరత్

మొయినాబాద్ మార్చ్ 17 (వార్తా వేదిక సూర్య): నిరుద్యోగ యువత స్వయం ఉపాధితో ఆర్థికంగా అభివృద్ధి చెందుతూ తమ కుటుంబాలతో సంతోషంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఇంచార్జ్ బీమ్ భరత్ మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం లు అన్నారు మొయినాబాద్ మునిసిపాలిటీ పరిధిలోని చిలుకూరు గ్రామ సమీపంలో చిలుకూరు గ్రామానికి చెందిన సంగేరి నాగేష్ ఏర్పాటు చేసిన గ్రీష్మ ఫామ్ హౌస్‌ను ప్రారంభించడంతో ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చేవెళ్ల ఇంచార్జ్ భీమ్ భరత్ మాజీ ఎమ్మెల్యే కే.ఎస్ రత్నం పాల్గొని ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి ప్రపంచ కాలంలో ఉద్యోగాలు పోటితత్వం ఎంతో పెరిగాయని సూచించారు ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు సంగేరి మల్లేష్ మాట్లాడుతూ నేటి కాలంలో యువత ఉద్యోగాలు లేక




ఎంతో ఇబ్బందుల్లో ఆర్థిక పరిస్థితులు ఎదుర్కొంటున్నారని అన్నారు అలాంటి సమయంలో గ్రీష్మ ఫామ్ హౌస్ ఏర్పాటు చేసుకున్న సంగేరి నాగేష్ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు సంగేరి




మల్లేష్, విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం మండల అధ్యక్షుడు రాంపల్లి సంతోష్ కుమార్ చారి ,శంకరయ్య, దశరథ్, కిరణ్, కిషోర్, నాయకులు గ్రామస్తులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ ప్రధాన సలహాదారుడు వేం నరేందర్ రెడ్డికి వినతి

### - చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి

ఎల్ బి నగర్, మార్చి 17(వార్త వేదిక సూర్య): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారుడు(సిఎం ప్రజా వ్యవహారాలు) వేం నరేందర్ రెడ్డిని సోమవారం గచ్చిబౌలి లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పలు అంశాలు , అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించి వినతి చేసిన గడ్డి అన్నారం



వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డ ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ సి హెచ్ భాస్కర చారి,సభ్యులు బండి మధుసూదన్ రావు, రఘుపతిరెడ్డి, అంజయ్య, మచ్చేందర్ రెడ్డి,నవరాజ్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.18,000లు ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలి

### పిఎఫ్, ఈఎస్ఐ. ఉద్యోగ భద్రత కల్పించాలి

### సిఐటియు చండూరు మండల కన్వీనర్ జెర్రిపోతుల ధనంజయ

చండూరు,(వార్త వేదిక సూర్య): అసెంబ్లీ సమావేశాల్లో ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 18000/- ఫిక్స్ వెతనం నిర్ణయించాలని అర్హులైన వారికి సెకండ్ ఏఎన్ఎం లుగా ప్రమోషన్లు కల్పించాలని సిఐటియు చండూరు మండల కన్వీనర్ జెర్రిపోతుల ధనంజయ అన్నారు. సోమవారం తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) యూనియన్ ఆధ్వర్యంలో చండూరు ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి ఎమ్మార్వో గారికి సమస్యల మీద వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా దశలవారీగా పోరాటాలు నిర్వహించిన స్పందించలేదని వెంటనే ప్రభుత్వం స్పందించి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఇస్తున్న పారితోషకాలను 18000 లకు పెంచి ఫిక్స్



వేతనం నిర్ణయించాలని, పారితోషం లేని అదనపు పనులు ఆశాలతో చేయించకూడదని, ఆశలకు పని భారం తగ్గించాలని పెండింగ్ లో ఉన్న కరోనా రిస్క్ అలవెన్స్ బకాయి డబ్బులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆశ వర్కర్స్ కు ప్రమాద బీమా ,పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ప్రసూతి సెలవులు పైన సర్కులర్ ను వెంటనే జారీ చేయాలని హెల్త్ కార్డ్స్ ఇవ్వాలి ఆశాలకు జాబ్ చార్ట్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు చిట్టి




మల్ల లింగయ్య, రైతు సంఘం మండల కార్యదర్శి ఈరటి వెంకటయ్య, ఆశ వర్కర్స్ యూనియన్ చండూరుమండల అధ్యక్ష కార్యదర్శులు జ్యోతి, కట్ట పద్మ, విజయలక్ష్మి, నాగమణి, పరమేశ్వరి, సిహెచ్ రోజా, లలిత, సుమలత, వేధావతి, నాగమణి, జ్యోతి, జయమ్మ, లక్ష్మి, దుర్గ, స్వప్న, భవాని, రాణి, పద్మ, అలివేలు, సుజాత, సంతోషి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## బిజెపి కార్పొరేటర్లతో మధుయాష్కి హనీమూన్

### - ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

ఎల్ బి నగర్, మార్చ్ 17(వార్త వేదిక సూర్య): ఎల్బీనగర్ లో ప్రోటోకాల్ రగడ జరగడంతో రంగంలోకి దిగిన పోలీసులు టిఆర్ఎస్ నేతలను అరెస్ట్ చేశారు.ఈ ఘటనపై ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఎల్బీనగర్ డిసిపి కార్యాలయానికి చేరుకొని ఫిర్యాదు చేశారు. కొంతమంది కార్పొరేటర్లతో మధుయాష్కి గౌడ్ హనీమూన్ నడుస్తుందని ఎద్దేవా చేశారు. బిజెపి నేతలు మధుయాష్కి మంతనాలు చేస్తున్నారు. వ్యక్తిగత కక్షలతోనే తమపై దాడులు జరుగుతున్నాయని ఆయన తెలిపారు.




## ఎండిపోయిన పంట పొలాలకు నష్టపరిహారం చెల్లించాలి

### ప్రజా పోరాట సమితి (పిఆర్‌పిఎస్) రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకట్ స్వామి డిమాండ్

చిట్యాల, మార్చి 17 (వార్తావేదిక సూర్య): భూగర్భ జలాలు ఇంకిపోవడం వల్ల, బోర్ల నుండి నీరు రాకపోవడం వల్ల, ధర్మారెడ్డి పల్లి కాలువ, పిల్లాయిపల్లి కాలువల నీరు ప్రవహించకపోవడం వల్ల, ఎస్ఎల్బీసీ సొరంగ మార్గం స్వప్నంగానే మారడం వల్ల, నల్లగొండ జిల్లా రైతాంగం సాగునీటి సమస్యలు అపరిస్కృతంగా మారి, కొద్దో గొప్పో వేసిన వరి పంట సగానికి సగం ఎండిపోయి, రైతాంగం శోకసంద్రంలో మునిగిందని దానిని ప్రభుత్వం రెవెన్యూ, వ్యవసాయ శాఖల ద్వారా సర్వే చేయించి, రైతాంగాన్ని ఆదుకోవడానికి తగిన నష్టపరిహారాన్ని చెల్లించాలని" ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకట్ స్వామి డిమాండ్ చేశారు. రామన్నపేట మండలం ఉత్తటూరు, చిట్యాల మండలం వనిపాకల గ్రామాల్లో ఎండిన వరి పంటలను పరిశీలించి, రైతాంగాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ పి ఎస్ నాయకులు ఏనుగు నర్సిరెడ్డి, నాగిళ్ల యాదయ్య, బర్రె సంజీవ, బట్టు శ్రీశైలం యాదవ్, గుండెబోయిన నరసింహ



ముదిరాజ్, గ్యార నాగరాజు, మాచర్ల సంజీవ, అశోక్, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

## ఎండిపోయిన పంటలకు ప్రభుత్వం ఎకరాకు 40,000 నష్టపరిహారం ఇవ్వాలి



### బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు బానోత్ శత్రు నాయక్

తుర్కపల్లి, మార్చి 17(వార్త వేదిక సూర్య): ఎండిపోయిన పంటలకు ప్రభుత్వం ఎకరాకు 40,000 నష్టపరిహారం ఇవ్వాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు బానోత్ శత్రు నాయక్ అన్నారు .సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలో బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ దేశ నాయక్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి రైతులకు పాల ధరను పెంచి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లు నరసింహ యాదవ్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు ఆకుల భాస్కర్, జిల్లా నాయకులు కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్, ఆకుల రమేష్, షేక్ చాంద్ పాషా, కానుగంటి భాను ,తదితరులు పాల్గొన్నారు



## విద్యార్థులు బాల్య దశ నుంచే ఉన్నత లక్ష్యాలను అలవార్చుకోవాలి

**మోత్కూరు,మార్చి 17 (వార్తావేదిక సూర్య):** బాల్య దశనుంచే గురువులు చెప్పిన విద్యను అనుసరిస్తూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని సన్మార్గంలో నడవాలని పాటిమట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మిర్యాల దామోదర్ అన్నారు. సోమవారం నాడు మోత్కూరు మండలం పాటిమాట్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం.లింగమల్లు, గాదె వెంకటేశ్వర్లు, బి.మల్లయ్య, విమయదయ్య, దర్శనం వెంకన్న, చిరుమర్తి యాదయ్య, కె.కవిత, డి.తిరుపతి కె.కృష్ణవేణి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా వీడ్కోలు సమావేశం

**ఆత్మకూర్ (యమ్),మార్చి 17 (వార్తావేదిక సూర్య):** మండలంలోని ఖప్రాయపల్లి ఉన్నత పాఠశాలలో యస్‌యస్‌సి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు పలికారు.. విద్యార్థులు జీవితంలో ఉన్నత




లక్ష్యాలు సాధించి తల్లిదండ్రులకు, చదివిన పాఠశాలకు మంచి పేరు తేవాలని ప్రధానోపాధ్యాయురాలు మేడసాని రత్నమాల అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి.. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు రాంబాబు, శ్రీధర్, సురేందర్ రెడ్డి, మురళి, వెంకన్న, సల్మా పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి అండగా కునూరు సాయికుమార్ గౌడ్

### - రూ.10000/- రూపాయల ఆర్థిక సహాయం అందజేత

**యాదాద్రిభువనగిరి జిల్లా బ్యూరో, మార్చి17(వార్తావేదిక సూర్య):** మండలంలోని భోగారం గ్రామానికి చెందిన మేడి యాదయ్య మృతి చెందగా ఆయన మృతికి చింతిస్తూ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కునూర్ సాయికుమార్ గౌడ్ మృతదేహనికి పూలమాలవేసి నివాళులర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం మృతుని కుటుంబానికి రూ. 10000/- రూపాయల ఆర్థిక సహాయం అందజేసి, వారి కుటుంబానికి అండగా ఉంటానని హామీ



ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూనూరు గోపాల్, జిఎస్ యాదవ్, భోగ సహదేవ్, అంతటి మల్లేష్, కునూరు రాజు, బిఎన్ యాదవ్, బద్దుల మహేష్, జెల్ల శీను, రత్నం నరసింహ, మేడి సాయిబాబా, మేడి శంకరయ్య, మేడి కృష్ణ, రాంబాబు, మేడి నరసింహ, మేడి రమేష్, మేడి హరి, తదితరులు పాల్గొన్నారు.

## దంతాల శుభ్రతపై విద్యార్థులకు అవగాహన

**మోత్కూరు,మార్చి 17 (వార్తావేదిక సూర్య):** విద్యార్థులు దంతాలను ఎప్పటికప్పుడు శుభ్రపరచుకోవాలని డాక్టర్లు ప్రణవి, కోమాలి, రిత్విక సాయినాథ్ అన్నారు. సోమవారం నాడు నార్కట్ పల్లి కామినేని దంత వైద్యశాల వైద్యులచే మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని కొండగడప




మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల లో విద్యార్థిని విద్యార్థులకు దంత వైద్య పరీక్షలు చేసి నోటి పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.శ్యామల, ఉపాధ్యాయులు గంధం శ్రీనివాసరావు, గూడెల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుడు ప్రకాష్ రాయుడుకి పరామర్శ

**మోత్కూరు, మార్చి 17 (వార్తావేదిక సూర్య):** అనారోగ్యంతో బాధపడుతున్న బి.ఆర్.ఎస్ మాజీ రాష్ట్ర కార్యదర్శి కల్వల ప్రకాష్ రాయుడును సోమవారం నాడు మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోఆయన నివాసం వద్ద బి.ఆర్.ఎస్.జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణ రెడ్డి పరామర్శిం



చారు. ఆయన వెంట బి.ఆర్.ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్ జంగ శ్రీను, పట్టణ మాజీ కార్యదర్శి గజ్జి మల్లేశం, జిల్లా నాయకులు బందెల శ్రీనివాస్ ఉన్నారు.




## అంతర్జాతీయ పాటల గాయకుడుగా మోత్కూరుకు చెందిన యువకుడు చింత వెంకటేష్‌కు అవార్డుల ప్రతిభ

**మోత్కూరు, మార్చి 17 (వార్తావేదిక సూర్య):** ఆయన పాటలు అంటే ఇష్టం ..ఆయన ఎక్కడైనా పాట వింటే ఆగని గానం. ఆయనే మోత్కూరు మున్సిపాలిటీ లోని సుందరయ్య కాలనీ చెందిన చింత వెంకటేష్..నిరుపేద




కుటుంబానికి వెంకటేష్ తన చిన్నతనం నుంచే పాటలు వింటూ దానిని ఎలా నేర్చుకోవాలని తాపత్రయ పడుతూ టేప్ రికార్డుల, టీవీలలో వచ్చే పాటలు ద్వారా చక్కగా నేర్చుకొని నేడు అంతర్జాతీయ స్థాయిలో 16 గంటల సమయంలో 10 భాషలలో ప్రముఖుల ముందు పడి 3 అవార్డులు ఆయన సొంతం చేసుకున్నారు. వివరాల్లోకి వెలితే గుండాల మండలం అంబాల గ్రామానికి ఈ యువకుడు నిరుపేద దళిత కుటుంబంలో జన్మించి పాటలలో అద్భుతమైన రీతిలో పాడి గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రసుతం మోత్కూరులో సుందరయ్య కాలనీ ఉంటున్నారు. అవార్డుల సాధించిన యువకుడు చింత వెంకటేష్ మోత్కూరులో విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 16న హైదరాబాద్ లోని హిమాయత్ నగర్ అంతర్జాతీయ పాటల పోటీలో వెంకటేష్ 16 గంటల సమయంలో 10 భాషలలో సుదీర్ఘంగా పాడి వండర్ బుక్ రికార్డు, జీనియస్ బుక్ అఫ్ రికార్డు, రాయల్ అఫ్ సక్సెస్ బుక్ సాధించినట్లు చెప్పారు.. అంతర్జాతీయ 3 అవార్డులు సాధించిన వెంకటేష్‌కు తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ ఇండియన్ చీఫ్ కో..ఆర్డినేటర్ బింగి నరేంద్ర గౌడ్, జీనియస్ ఆఫ్ బుక్ రికార్డ్ తెలంగాణ .ఆర్డినేటర్ టి.సుభాషిణి రాయల్ సక్సెస్ బుక్ ఆఫ్ రికార్డ్ ఇండియా చీఫ్ కో.ఆర్డినేటర్ ఎం.హారిక ఈ కార్యక్రమంలో పాల్గొని తనను అభినందించినట్లు వెంకటేష్ తెలిపారు.16 గంటల సమయంలో 10 భాషలలో పాటల పాడి పలువురిని అబ్బూరిపర్చిన వెంకటేష్ ను ప్రముఖులు, నటుడు చింత గణేష్,,ఎస్పీ నిర్మల త్రినాథ రావు, అరుణ ప్రశంసించారని చెప్పారు. 16 గంటలలో 10 భాషలలో పాటలు ద్వారా తాను నెలకొల్పిన రికార్డు సంగీత ప్రపంచంలో అరుదైన ఘనత సాధించానని తెలిపారు.

## కంకర రోడ్డునీ బీటి రోడ్డుగా మార్చాలి

**ఆత్మకూర్ (యమ్)మార్చి 17 (వార్తావేదిక సూర్య):** మండలంలోని సిపిఎం పార్టీ పోరుబాట కార్యక్రమంలో భాగంగా......తుక్కాపురం నుండి రహీంఖాన్ పేట వరకు మెయిన్ రోడ్డు , గుంటలను పూడ్చాలని, కంకర ఉన్నందున ప్రమాదాలు జరుగుతున్నాయి, కావున వెంటనే బీటి రోడ్



వేయాలని,సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వేముల బిక్షం మాట్లాడుతూ... మోత్కూర్ హైద్రాబాద్ కు ఎక్కువగా వాహనాలు వెళ్తుంటాయని, గుంట, కంకర రోడ్డు ఉండటంతో పక్కకు వెళ్లలేని పరిస్థితిలో ప్రమాదాలు జరుగుతున్నాయని, అన్నారు సంవత్సరం నుండి ప్రమాదాలు జరుగుతున్న అధికారులు పట్టించుకోవడం లేదని అన్నారు. ఆర్ అండ్ బీ అధికారులు తక్షణమే గుంటను పూడ్చాలని , బీటి రోడ్డు వేయాలని కోరారు. గత సంవత్సర కాలంగా రహీంఖాన్ పెట్-తుక్కాపురం రోడ్డు నిర్మాణ పనుల జాప్యంతో చాలామందికి ప్రమాదాలు జరిగాయని, కాని ఇప్పటికి రోడ్డు పనులు పూర్తి కాలేదని దీనికి ప్రభుత్వం, అధికారులే బాధ్యత వహించాలని అన్నారు. తక్షణమే ప్రమాధాకరంగా ఉన్న గుంటలను పూడ్చటంతో, పాటు రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చెయ్యాలని, అదేవిధంగా రహీం ఖాన్ పేట స్టేజి వద్ద బస్సులు ఆపాలని, యాదగిరిగుట్ట డిపో, తొర్రూర్ డిపో మేనేజర్లకు వినతి పత్రం ద్వారా తెలియజేయడం జరిగింది అయినా కూడా అధికారులు స్పందించడం లేదు, ప్రజలకు చాలా ఇబ్బంది కలుగుతుంది , లేని పక్షంలో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు తుమ్మల సత్యనారాయణ రెడ్డి, కలవలా రమేష్, కన్నెబోయిన ఐలయ్య, జె సత్యం, కేశవులు, సామ వెంకటరెడ్డి, సిఐటియు మండల కన్వీనర్ బడికే ఐలయ్య, వేపూరి బుగ్గ రాములు,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ నిరాహార దీక్షలో పాల్గొన్న అడ్డగూడూర్ మండల ఎమ్మార్పీఎస్ నాయకులు

**అడ్డగూడూర్,మార్చి 17 (వార్తావేదిక సూర్య):** నిరహార ఉమ్మడి నల్లగొండ మహాజన సోషలిస్టు పార్టీ (ఏంఎస్పి) కో ఆర్డినేటర్ కందుకూరి సోమన్న మాదిగ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ....మాదిగల జనాభా దామాషా ప్రకారం 11 శాతం రిజర్వేషన్ కల్పించి A,B,C,D నాలుగు గ్రూపులుగా ఏర్పాటు చేసి వర్గీకరణకు పూర్తి చట్టభద్దత కల్పించిన తర్వాతనే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ శాంతియూత నిరసన నిరహార దీక్షలను చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడ్డగూడూర్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సూరారం రాజు, ఎమ్మార్పీఎస్ యాదాద్రి జిల్లా నాయకులు గూడెపు పాండు,పరమేష్ గూడెపు ప్రధాన కార్యదర్శి బాలెంల నరేష్ , అధికార ప్రతినిధి పనుమటి సతీష్ ,ఎమ్మార్పీఎస్ మాజీ




మండల అధ్యక్షులు గజ్జెల్లి రవి,మండల ఎమ్మార్పీఎస్ బాలెంల అయోధ్య, బాలెంల మల్లేష్ (డప్పు),పోలేపాక అబ్బులు,బాలెంల రాజు,గజ్జెల్లి క్రిష్ణ,డప్పు యాదగిరి, బాలెంల బాబురావు,డప్పు ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.





## ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్ లేకుండా చూడాలి

### జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, (వార్తావేదిక సూర్య):** వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్ హనుమంతరావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డితో కలసి అర్జీలను స్వీకరించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి లో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 58 అర్జీలను స్వీకరించారు. సంబంధిత అధికారులు దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాల న్నారు. అందులో రెవిన్యూ శాఖ 34, జిల్లా పంచాయతీ శాఖ 11, మున్సిపాలిటీ 3, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ 2, సివిల్ సప్లైస్ 2,దేవాదాయ శాఖ 2, జిల్లా కో ఆపరేట్, ఆర్ అండ్ బి, జిల్లా సంక్షేమ, లేబర్ శాఖలకు ఒక్కొకటి చొప్పున వచ్చాయి. ప్రజావాణి అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లా



డుతూ స్టేట్ ప్రజావాణిలో వచ్చిన దర ఖాస్తులను కూడా పరిశీలించి పరిష్కరించాలన్నారు. వివిధ శాఖలలో పెండింగ్ ఉన్న సంక్షేమ అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభా రాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.






## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**రామన్నపేట, మార్చి 17 (వార్తావేదిక సూర్య):** రామన్నపేట మండలంలోని కొమ్మాయిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని సోమవారం ఘనంగా జరుపుకున్నారు. జిల్లా విద్యాశాఖ అధికారిగా ఎర్ర జ్యోతి బాసు వ్యవహరించగా, జిల్లా కలెక్టర్‌గా కొండ గడప రంజిత్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా కొండగడప సాయిచంద్ తమ పాత్రలను పోషించారు. అనంతరం జరిగిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళీధర్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులలో సృజనాత్మకత ను పెంపొందించవచ్చు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సఫియా బేగం, కోట విజయ వెంకన్న, నాగమణి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస చారి, గడ్డం శ్రీనివాస్, సమరీన్ పాల్గొన్నారు.

## ఘనంగా స్వామివారికి అభిషేకం

**భూదాన్ పోచంపల్లి, మార్చి 17 (వార్తావేదిక సూర్య):** మున్సిపాలిటీ పరిధిలోని ముక్తాపూర్ గ్రామంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్న కేశవ స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమ వారము స్వామివారికి 108 కలశములతో క్షీరాభిషేకం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో



ప్రాబోధిక ఆరగింపు, గరుడా దివాసం, హారతి, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద గోష్టి, యాగశాల ప్రవేశం, మూర్తి కుంభ స్థాపన, అగ్ని ప్రతిష్ట, మూలమంత్ర నిత్య హెూమం, లఘు పూర్ణాహుతి, స్వామివారికి అభిషేకం, అష్టోత్తర శత(108 కలశములతో) క్షీరాభిషేకం, నిత్య హెూమం పూర్ణాహుతి హరణం, హారతి, హారగింపు , బలిహరణం మంగళ శాసనం ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ గుండ్ల రమేష్ గౌడ్, మాజీ సర్పంచులు దా రెడ్డి మల్లారెడ్డి, కొంగరి కృష్ణ, మునుకుంట్ల బాలచంద్రం గౌడ్ , మాజీ కౌన్సిలర్ దా రెడ్డి మంజుల వేణుగోపాల్ రెడ్డి, ధర్మకర్తలు దేవి గారి ధనంజయ, మోడెపు అశోక్ గౌడ్, మునుకుంట్ల రామ్ కుమార్ , గోదాస్ శ్రీనివాస్, దానయ్య ,పోతగల రవి , దొర గండ్ల ప్రభాకర్ , కొండమడుగు భాస్కర్ , గొలనుకొండ సుగుణమ్మ మల్లయ్య, ఇడ మో ని ధనలక్ష్మి పాండు, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**వలిగొండ,మార్చి 17 (వార్తావేదిక సూర్య):** మండల పరిధిలోని ఆరూరు లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000-2001 వ సంవత్సరం 10 వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు 25 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భముగా సోమవారం అదే పాఠశాలలో ఒక చోట కలిసి చదువునేర్పిన గురువులని సన్మానించి, గత స్మృతులను నెమరు వేసుకొని కష్టసుఖాలను తెలిసికొని సరదాగా గడిపారు. ఈ కార్యక్రమంలో గురువులు దామోదర్, యాదయ్య, రాములు, రమేష్, పోషణాచారి, విద్యార్థులు రెబ్బసు నర్సింహా, కృష్ణ, శేఖర్ రెడ్డి, వేణు, ఉపేంద్ర చారి, గణేష్, మంజుల, రేవతి, అర్చన, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం, యాదగిరిగుట్ట

**తేదీ : 17-03-2025, సోమవారం**

### శ్రీస్వామి వారి ఆదాయము రూ: 19,29,241/-

**శ్రీ స్వామి వారికి 1640 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.**

| | | |
|---|---|---|
| కళ్యాణ కట్ట | - | 82,000/- |
| ప్రధాన బుకింగ్ | - | 1,16,550/- |
| కైంకర్యములు | - | 1900/- |
| సుప్రభాతం. | - | 3,800/- |
| బ్రేక్ దర్శనం. | - | 66,900/- |
| వ్రతాలు | - | 94,400/- |
| వాహన పూజలు | - | 5,800/- |
| VIP దర్శనం | - | 1,95,000/- |
| ప్రచారశాఖ | - | 10,750/- |
| పాతగుట్ట | - | 22,200/- |
| కొండపైకి వాహన ప్రవేశం | - | 2,70,000/- |
| యాదఋషి నిలయం | - | 38,534/- |
| సువర్ణ పుష్పార్చన | - | 50,516/- |
| శివాలయం | - | 9,900/- |
| శాశ్వత పూజలు. | - | 17,500/- |
| పుష్కరిణి | - | 600/- |
| ప్రసాదవిక్రయం | - | 7,92,130/- |
| లాకర్స్ | - | 140/- |
| అన్నదానం | - | 8,638/- |
| విమాన గోపురం | - | Nill/- |
| లీజెస్ | - | 56,286/- |
| ఇతరములు | - | 85,697/- |











## ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేత

**వలిగొండ, మార్చి 17 (వార్తావేదిక సూర్య):** మండల పరిధిలోని మాందాపురం గ్రామంలో దాతల సహకారంతో నిర్మించిన శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామీ ఆలయంలో సోమవారం నుండి గురువారం వరకు నిర్వహిస్తున్న 17 వ వార్షిక బ్రహ్మోత్సవాలలో నిర్వహించనున్న స్వామివారి కళ్యాణానికి హాజరు కావాలని స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి ఆహ్వాన పత్రిక అందజేసారు. ఈ కార్యక్రమంలో సోలిపురం సాగర్ రెడ్డి, పలుసం నవీన్, కుసంగి స్వామీ, కుసంగి రాములు, దేశపాక బాబు, పలుసం శివ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రామలింగేశ్వరుని రథోత్సవం

### ఆకట్టుకున్న కోలాట ప్రదర్శన

**మోత్కూరు,మార్చి 17(వార్త వేదిక సూర్య):** శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా మోత్కూరు పట్టణ కేంద్రంలో సోమవారం నాడు ఆలయం నుండి కొత్త బస్టాండ్ నుంచి, పాత శ్రీకాంతాచారి చౌరస్తా మీదుగా అంభేత్కర్ చౌరస్తా వరకు రథోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు..రథాన్ని పుర వీధుల ఊరేగింపుగా కోలాట నృత్య ప్రదర్శనలు ప్రజలను. ఆకట్టుకున్నాయి. రథోత్సవానికి భక్తులు మంగళహారతులతో పట్టి టెంకాయలు కొట్టి తమ మొక్కులను తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్, ఉపాధ్యక్షుడు బుర్ర యాదయ్య,




క్షమిటి సభ్యులు బయ్యని రాజు,పట్టూరి అంజయ్య, గుండు శ్రీను నేత , బుర్ర శ్రీనివాస్ గౌడ్, పాలోజు శేఖర్ చారి, మర్తి ఆనందం బుర్ర, నర్సయ్య, అన్నెపు నర్సింహ్మా , జంగ కొమురయ్య, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## డి.సి.పి.ని మర్యాదపూర్వకంగా కలిసిన తిరుమలేష్

**మోత్కూరు,మార్చి 17(వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి నూతన డి.సి.పి. ఆకాంశ్ యాదవ్‌ను సోమవారం నాడు జిల్లా కేంద్రంలో ఎస్.సి.ఎస్.టి విజిలెన్స్ ఆన్ మనిటరింగ్ కమిటీ సభ్యులు దాసరి




తిరుమల్లేష్ పూప మొక్కను అందజేసి మర్యాద పూర్వకంగా కలిశారు.ర్ సందర్భంగా తిరుమల్లేష్ విలేకరులతో మాట్లాడుతూ ఎస్.సి.ఎస్.టీ కేసుల పరిహారాల అంశంలతో పాటు పలు విషయాలను చర్చించినట్లు తెలిపారు.

## మృతురాలి కుటుంబ సభ్యులకు బియ్యం పంపిణీ

**మోటకొండూర్,మార్చి 17(వార్త వేదిక సూర్య):** మోటకొండూరు మండలంలోని అమ్మనబోలుకు చెందిన ఈనాడు జర్నలిస్టు బొజ్జ రమేష్ మాతృమూర్తి బొజ్జ



చంద్రమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా తోటి జర్నలిస్టులు రమేష్ తో పాటు కుటుంబసభ్యులను పరామర్శించి 50 కిలోల బియ్యం పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు చామల మహేందర్ రెడ్డి, గుర్రాల నాగరాజు, షేక్ ఉస్మాన్,కంది చంద్రకళ వెంకట్ రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దాతల సహకారం అభినందనీయం

### రెడ్ క్రాస్ సంస్థ జిల్లా చైర్మెన్ లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి

**మోత్కూరు,మార్చి 17(వార్త వేదిక సూర్య):** ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనలో పాఠశాల పూర్వ విద్యార్థులు దాతల రూపంలో సహకారం అందించడం అభినంద నీయమని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డాక్టర్ గుర్రం లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి అన్నారు. సోమవారం మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన పూర్వ విద్యార్థుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.అనంతరం పాఠశాల పూర్వ విద్యార్థి సుంకరనేని సురేష్ బాబు అమ్మానాన్నల జ్ఞాపకార్థం ఐదు లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన భోజనశాలను ప్రారంభించారు.

ఈ సందర్భంగా లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించిన విద్యార్థులే జీవితంలో విజయాలు సాధించి ఉన్నత స్థాయిలో ఉన్నారని అన్నారు. సురేష్ బాబు ను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని సంస్కారవంతమైన పౌరుడిగా చదువు చెప్పిన పాఠశాలకు ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకువచ్చే విధంగా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో దాత సుంకరనేని సురేష్ బాబును పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం ,అన్ని తరగతుల విద్యార్థులు శాలువాతో ఘనంగా సత్కరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తీపిరెడ్డి గోపాల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ ధబ్బేటి శైలజ మాజీ సర్పంచ్ బయ్యని పిచ్చయ్య వివిధ పార్టీల నాయకులు అవిశెట్టి అవిలిమల్లు ,కొణతం నాగార్జున్ రెడ్డి ,అన్నెపు వెంకట్, డి.సత్యనారాయణ చారి ,మెతుకు అంజయ్య పాఠశాల పూర్వ విద్యార్థులు గుజ్జ సోమ నర్సయ్య, మొగుళ్లపల్లి సోమయ్య, బయ్యని రాజు, ఉపాధ్యాయులు దేవినేని



అరవిందరాయుడు, ఇ.రాంప్రసాద్ ,టి అంజయ్య డి వెంకటయ్య ,కే శ్రీనివాస్, సుధీర్ కుమార్ ,లలిత కుమారి ,మంజుల, రామకృష్ణ రవీందర్ రెడ్డి ,ప్రవీణ్ కుమార్ ,అక్కినేపల్లి వెంకటాచారి ,స్వప్న ,రవికుమార్ ,ఆర్ వెంకటాచారి ,లింగయ్య ,తౌర్ర ఉప్పలయ్య,మర్రి జయశ్రీ ,విమలమ్మ , మేకల శశి కుమార్, వెంకటేశ్వర్లు ,శంకర్ ,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్‌లో హ్యాండ్ లూమ్ టెక్స్‌టైల్ రంగానికి రెండు వేల కోట్లు కేటాయించాలి : శాంతికుమార్ డిమాండ్

**మోత్కూరు, మార్చి 17(వార్త వేదిక సూర్య):** చేనేత పరిశ్రమ కార్మికుల కోసం ఉపాధి సంక్షేమ కోసం చేనేత అభివృద్ధి బోర్డు ఏర్పాటు చేయాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతి కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ మేరకు సోమవారం నాడు హైదరాబాద్ లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఎమ్మెల్సీ కోదండరాం లకు వినతి పత్రాలు ఆ సంఘం ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్రిఫ్ట్ పథకాలు ప్రతి కార్మికులకు 1200 రూ..అనుబంధ సంఘా లకు 800 రూ.. బ్యాంకులో జమ చేయడానికి అనుమతించాలని అన్నారు. ముఖ్యమంత్రి గతంలో ప్రకటించిన కోటిన్నర చీరలు 500 రూపాయలకు తయారు చేయడానికి ఆర్డర్ ఇస్తానన్న మాట



నిలబెట్టుకోవాలన్నారు. చేనేత కార్మికులకు ఉపాధి లేక 32 మంది కార్మికులు ఆత్మహత్య చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జీవనో పాది లేక ఆత్మహత్య లు చేసుకున్న ప్రతి కార్మికులకు 10 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియ ఇవ్వాలని, ఆయా కుటుంబాలకు అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. తాము ఇచ్చిన వినతి పై డిప్యూటీ సిఎం, విక్రమార్క, కోదండ రామ్ లు సానుకూలంగా స్పందించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుక పోయి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు శాంతి కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, పవర్ లూమ్ రాష్ట్ర అధ్యక్షుడు ముషం రమేష్, కార్యదర్శి కూరపాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్య దశ నుంచే విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలి

### జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలప్రధానోపాధ్యాయులు, (ఎం.ఈ.ఓ) తీపిరెడ్డి గోపాల్ రెడ్డి

**మోత్కూరు, మార్చి 17(వార్త వేదిక సూర్య):** విద్యార్థులు బాల్య దశ నుంచి ఉన్నత స్థాయికి చేరుకునే విధంగా ముందుకు అడుగులు వేయాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, (ఎం.ఈ.ఓ) తీపిరెడ్డి గోపాల్ రెడ్డి అన్నారు. సోమవారం నాడు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో ఆయన పాల్గొని



మాట్లాడుతూ తల్లిదండ్రులు ఎన్నో కష్టాలు పడుతూ విద్యార్థులను చదివిస్తున్నారని, వారి ఆశయాలు నెరవేర్చేందుకు ప్రతి పదో తరగతి విద్యార్థి అంటేనే బాల్య దశ అని దానిని ఆలోచించుకొని చెడు మార్గాలకు వెళ్లకుండా రానున్న రోజుల్లో మంచిగా చదువుకొని ఉన్నతసరికి చేరుకోవాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా విద్యార్థులు నృత్య ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాద్యాయులు తౌర్ర ఉప్పలయ్య ,దేవినేని అరవింద రాయుడు, మర్రి జయశ్రీ, మేకల శశికుమార్, రవికుమార్, వెంకటేష్ రాం ప్రసాద్ , వెంకట చారి తదితరులు పాల్గొన్నారు.



# త్రిబుల్ ఆర్ భూ నిర్వాసిత రైతుల అక్రమ అరెస్టు అప్రజాస్వామికం

### త్రిబుల్ ఆర్ బాధితుల ఐక్యవేదిక కన్వీనర్ చింతల దామోదర్ రెడ్డి

**చౌటుప్పల్, మార్చి 17 (వార్తా వేదిక సూర్య):** త్రిబుల్ ఆర్ భూనిర్వాసిత రైతులను అక్రమంగా దౌర్జన్యంగా పోలీసులు అరెస్టు చేశారని భూ నిర్వాసితుల ఐక్యవేదిక చింతల దామోదర్ రెడ్డి అన్నారు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. త్రిబుల్ ఆర్ భూ నిర్వాసితుల నార్త్ సైడ్ ఐక్యవేదిక కన్వీనర్ చింతల దామోదర్ రెడ్డి అక్రమ దౌర్జన్య అరెస్టులను ఖండిస్తూ ఎలాంటి కార్యచరణ లేని " లిఅసెంబ్లీ ముట్టడి ప్రోగ్రాం త్రిబుల్ ఆర్ బాధిత రైతులు చేస్తున్నారన్న అపోహతో పోలీస్ యంత్రాంగం 4 గంటల నుంచి సంగారెడ్డి, గజ్వేల్ భూనిర్వాసిత రైతుల ఇండ్ల మీదికి వచ్చి ఎలాంటి ఇన్ఫర్మేషన్ లేకుండా దౌర్జన్యంగా భయభ్రాంతులకు గురిచేస్తూ అక్రమంగా అరెస్టు చేశారనీ, ఇప్పటికే తమ భూములు త్రిబుల్ ఆర్ లో పోతున్నాయి అన్న భయంతో 10 మంది రైతులు మరణించడం జరిగిందనీ, ట్రిపుల్ ఆర్ బాధిత రైతులకు అండగా ఉండాల్సిన రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి అక్రమ అరెస్టులు చేయించడం వలన రైతులు భయాందోళనకు చెంది చనిపోయే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయనీ రైతులు ఆధైర్య పడద్దని రైతులందరూ ఐక్యవేదిక తరపున ఐకమత్యంతో పోరాడుదాం అన్నారు. ఈ సందర్భంగా భూ నిర్వాసిత రైతులు గుజ్జుల సురేందర్ రెడ్డి, జాల వెంకటేష్ యాదవ్,డబ్బేటి రాములు గౌడ్, బోరం ప్రకాశ్ రెడ్డి, సందగల మల్లేష్ గౌడ్ మరుపాక లింగం గౌడ్ సంగారెడ్డి రైతులు పట్లోళ్ల రమేష్, పట్లోళ్ల ప్రతాప్



సింగ్,సేతు తలారిలు, గజ్వేల్ రైతులు జోసెఫ్, శ్రీనివాస్, బాల మల్లయ్య,మల్లేష్, భువనగిరి రైతులు ఔశెట్టి పాండు యాదవ్, అనిల్ తదితరులు ముక్త కంఠంతో రైతుల అక్రమ అరెస్టులను ఖండిస్తూ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ నాయకులు శ్రీమతి ప్రియాంక గాంధీ, అనిల్ కుమార్ రెడ్డి గారు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు బహిరంగ సభలలో బాధిత రైతులకు హామీలు గెలిచి పదవులెక్కిన తర్వాత ఇచ్చి మాట తప్పుతున్న నాయకుల పైన ఎలాంటి చర్యలు తీసుకోవడం చేతకాని అధికారులు రైతులని అరెస్ట్ చేస్తున్న పరిస్థితుల్లో అక్రమ అరెస్టులను ఆపకపోతే ఉద్యమ తీవ్రతను పెంచుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**చౌటుప్పల్, మార్చి 17 (వార్త వేదిక సూర్య):** చౌటుప్పల్ మండల పరిధిలోని కొయ్యలగూడెం దీప్తి పాఠశాల 2010-11 బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు అశోక్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఆత్మీయ సమ్మేళనాన్ని కొంగరి వేణు కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా ఒకచోట చేరి గత అనుభవాలు నెమరు వేసుకున్నారు. 15 సంవత్సరాల తర్వాత కలుసుకున్న వారంతా ఒకరికొకరు పలకరించు కొని వారి జీవన స్థితిగతులు పంచుకుని రోజంతా ఆనం దంగా గడిపారు. ఈ సమ్మేళనంలో పన్నాల మధుసూదన్ రెడ్డి, ఉషశ్రీ, మౌనిక,




అరుణ,జ్యోతి,రజిత, మాధవరెడ్డి సుభాష్ రెడ్డి సందీప్ హరీష్ ఉపేందర్ సురేష్ శ్రీను నరసింహా శ్రీకాంత్ పాల్గొన్నారు.



## స్పీకర్‌ను అవమానపర్చిన కె.టి.ఆర్,జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం

**మోత్కూరు,మార్చి 17(వార్త వేదిక సూర్య):** అసెంబ్లీలో స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను అవమాన పర్చిన ఎమ్మెల్యేలు కె.టి.ఆర్, జగదీశ్వర్ రెడ్డిల దిష్టిబొమ్మలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మోత్కూరు మండలం పాటిమాట్ల గ్రామ ఎక్స్ రోడ్డు లో దహనం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్ మాట్లాడుతూ దళిత స్పీకర్ ప్రసాద్ ను ఏక వచనంతో అసెంబ్లీలో మాట్లాడుతున్న మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలను అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయాలన్నారు. కె.టి.ఆర్., జగదీశ్వర్ రెడ్డి ఇంకా అధికారంలో భ్రమలో అడ్డగోలుగా ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యే లపై అవాకులు , చెవాకులు పేలుతున్నారని మండిపడ్డారు. ఇకపై తమ నాయకులపై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి, మోత్కూరు పట్టణ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్, మండల నాయకులు చిరుమర్ధి యాదయ్య, పల్లెర్ల భాస్కర్, తిప్పర్తి రాయప్ప , పల్లపు సమ్మయ్య,గుండు యాదగిరి, నరేష్, వెంకట్ రెడ్డి, బీసు శ్రవణ్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



## శాసన మండలి చైర్మన్ కలిసిన చిట్యాల మండల కాంగ్రెస్ నాయకులు

**చిట్యాల, మార్చి 17(వార్త వేదిక సూర్య):** శాసనమండలి ఆవరణలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిని మరియు నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీ కేతవత్ శంకర్ నాయక్‌ని కలిసి పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ జిల్లా నాయకులు పల్లపు బుద్ధుడు.కోనేటి యాద గిరి, పొలగోని స్వామి, జన్నపాల శ్రీను, పట్ల జనార్ధన్,బొడ్డు శ్రీను.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**తుర్కపల్లి, మార్చి 17(వార్త వేదిక సూర్య):** తుర్కపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో సోమవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్గా తలారి దయానా, డీఈవోగా సహస్ర, ఎంఈఓగా అర్పియా, ప్రధానోపాధ్యాయురాలుగా ధృతి తమ ఒక్కరోజు బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారు.



ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు జే అరుణ, ఉపాధ్యాయులు రాజశేఖర్, రాధిక, మీనా ,రజియా, రమేష్, సరళ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY








## అంత్యక్రియల కోరకు ఆర్థిక సహాయం చేసిన మాజీ ఎంపీటీసీ

మర్రిగూడ,మార్చి 17 (వార్తావేదిక సూర్య): మండల పరిధిలోని మేటీచందాపురం గ్రామపంచాయతీకి చెందిన గిరి మారయ్య గారు అనారోగ్యం తో మృతి చెందిన విషయం తెలుసుకున్న నామాపురం మాజీ ఎంపీటీసీ ఊరిపక్క సరిత నగేష్ గారు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి పార్థివ దేహానికి పూల మాల వేసి అంత్య క్రియల కొరకు 10000 రూపాయలు వారి కుటుంబానికి ఆర్థిక సహాయం చేశారు.

వీరి వెంట బీఆర్ ఎస్ సీనియర్ నాయకులు లపంగి భిక్షం, దొడ్డి శ్రీను ,గిరి యాదయ్య ,గుయ్యని కృష్ణ గుయ్యని లింగయ్య, గిల్లి వెంకటయ్య తదితరులు ఉన్నారు.

### చందంపేట మండలం మాజీ ఎంపీపీ తండ్రిని
## పరామర్శించిన వడ్త్య రమేష్ నాయక్

దేవరకొండ, మార్చి 17 (వార్తావేదిక సూర్య): చందంపేట మండలం మాజీ ఎంపీపీ నున్సావత్ పార్వతిబి చందు నాయక్ గారి తండ్రి ఇటివలే అనారోగ్యంతో బాధపడుతు హైద్రాబాద్‌లో చికిత్స పొంది దేవరకొండ పట్టణ



ములో వారి నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న చందు నాయక్ తండ్రి కలిసి పరామర్శించిన బి.ఆర్.ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ నాయక్ ఈ కార్యక్రమంలో చందు నాయక్ చిత్రియాల రాములు గౌడ్ పాల్గొనారు

## పీఏ పల్లి పద్మశాలి సంఘం మండల అధ్యక్షునిగా జల్లా వెంకటేశ్వర్లు

దేవరకొండ, మార్చి 17 (వార్తావేదిక సూర్య): నూతనంగా ఎన్నికైన పి ఏ పల్లి మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు జెల్ల వెంకటేశ్వర్లు గారిని సన్మానించిన పీ ఏ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ మాజీ జడ్పీటీసీ అలుగుబెల్లి శోభారాణి ఏవి రెడ్డి శాలువా కప్పి,



పుష్పగుచ్చం, ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.వారి వెంట పి ఏ పల్లి మండల బిసి సెల్ మండల అధ్యక్షులు పల్లె సత్యనారాయణ, పునురెడ్డి ధర్మారెడ్డి, మాజీ ఎంపిటిసి వల్లూరు మధుకర్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ దేవరకొండ నియోజకవర్గ ఇంచార్జ్ పోతెం సహాదేవుడు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు నారాయణదాసు యాదగిరి, మైలు వెంకట్ రెడ్డి, నాగేష్, శ్రీను, కృష్ణయ్య, చిన్న, తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## నూతన పట్టు వస్త్రాలంకరణ మహొత్సవంలో పాల్గొన్న మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ, మార్చి 17 (వార్తావేదిక సూర్య): పిఏపల్లి మండలం అంగడిపేట సాయి మణికంఠ పంక్షన్ హాల్ తిరుమలగిరి మాజీ సర్పంచ్ సీత శ్రీరాములు కుమారుడి అజయ్ నూతన పట్టు వస్త్రాలంకరణ మహొత్సవం కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,మాజీ దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని చిన్నారుని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వెల్లుగురి వల్లపు రెడ్డి, మునగాల అంజి రెడ్డి,అర్వపల్లి నర్సింహ, మద సుధాకర్ గౌడ్,వంగల కృష్ణ రెడ్డి,రాయనబోయిన శ్రీను, బొడ్డుపల్లి మహేందర్,రమావత్ దామోదర్, బొడ్డుపల్లీ కృష్ణ, బోగది కృష్ణ రెడ్డి,నిరంజన్,జానీ,పెర్ల రవి, నర్సింహ, బొడ్డుపల్లి భాస్కర్,ఆంజనేయులు, శీలం వెంకట్, రాం రెడ్డి వెంకట్ రెడ్డి,తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.






## 19న జిల్లా విద్యాధికారి కార్యాలయం ముందు జరిగే ధర్నాను విజయవంతం చేయండి

### - పోలే సత్యనారాయణ

నల్లగొండ టౌన్, మార్చి 17 (వార్తావేదిక సూర్య): మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారానికై ఈనెల 19 తేదీ బుధవారం జిల్లా విద్యా శాఖ అధికారి కార్యాలయం ముందు జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని జిల్లాలోని మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ సిఐటియు జిల్లా కార్యదర్శి పోలే సత్యనారాయణ పిలుపునిచ్చారు.సోమవారం నల్గొండ మండలంలోని ముషంపల్లి, రసూల్ పుర,వెలుగుపల్లి, అన్నారం తదితర గ్రామాల పాఠశాలలో పనిచేస్తున్న కార్మికులను కలిశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ నాయకులు తమ పార్టీ అధికారంలోకి రాగానే మధ్యాహ్న భోజన కార్మికులకు పదివేల వేతనం అమలు చేస్తామని తమ మేనిఫెస్టోలో హామీ ఇచ్చారని అన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం కార్మికులకు ఈ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా బడ్జెట్ కేటాయించి పదివేల వేతనం అమలు చేయాలని, గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతినెల బిల్లులు, వేతనం వచ్చే విధంగా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. 8 నెలల నుండి గుడ్ల బిల్లు, మూడు నెలల బిల్లులు వేతనాలు అందక కార్మికులు అనేక ఇబ్బందులకు



గురవుతున్నారని, అప్పులు తెచ్చిన దగ్గర వడ్డీలు కట్టలేక అవమానాల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం కార్మికులకు బిల్లులు వేతనాలు చెల్లించి ఆదుకోవాలని అన్నారు. అనేకచోట్ల పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కార్మికులను వేధింపులకు గురి చేస్తున్నారని వేధింపులు ఆపాలని ఉపాధ్యాయులను కోరారు. ప్రభుత్వం ఇచ్చే గుడ్డు ధర రెండు గుడ్లకే సరిపోవడం లేదని మూడో గుడ్డు అదనంగా కార్మికులపై భారం పడుతుందని అన్నారు. అంగన్వాడి కేంద్రాల మాదిరిగా ప్రభుత్వమే నేరుగా పాఠశాలలకు గుడ్లు సరఫరా చేయాలనే డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెనూ చార్జీని ఒక్కొక్క విద్యార్థికి 25 రూపాయలు స్లాబ్ రేట్ నిర్ణయించి అమలు చేయాలని, ప్రొసిడింగ్ ఆర్డర్స్, గుర్తింపు కార్డులు, కాటన్ దుస్తులు యూనిఫామ్, పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా సౌకర్యం ప్రభుత్వం కల్పించాలని అన్నారు. తదితర సమస్యల పరిష్కారం కోసం మార్చి 19న జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం ముందు జరిగే ధర్నాను విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు ఎస్ డి, ఫాతిమా, బుచ్చపమ్మ, ఎల్లమ్మ ,అమీనా, గౌరె సత్తెమ్మ, బరిగల అలివేలు, పోతేపాక లింగమ్మ, కె సైదమ్మ, అండాలు తదితరులు పాల్గొన్నారు.

## ఎండిన వరి పంట పొలాలకు నష్టపరిహారం చెల్లించాలి

### కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వాసిపాక ముత్తిలింగం

నాంపల్లి, మార్చి 17 (వార్తావేదిక సూర్య): ఎండిన వరి పంట పొలాలకు నష్టపరిహారం ఒక ఎకరానికి 30 వేలు రూపాయలు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వాసిపాక ముత్తిలింగం అన్నారు.
సోమవారం మండల కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ సమావేశం పల్లేటి వెంకటయ్య అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా ముత్తిలింగం మాట్లాడుతూ , ఎండిపోయిన వరి పంట సాగు రైతులని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. ప్రైవేటు అప్పులు తెచ్చి,ఆరుగాలం కష్టపడి సాగుచేసిన పంట పొలాలు ఎండిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాలలో వ్యవసాయ అధికారులు, రెవెన్యూ అధికారులు గ్రామాలను సందర్శించి పంటల వారీగా,




రైతులకు నష్టపరిహారం అంచనా వేసి ఎకరానికి వరి పంట పొలాలకు 30 వేల రూపాయలు, మిర్చికి 40 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అన్ని పంటలకు మద్దతు ధర చట్టం చేయాలని నష్టపోయిన రైతులందరికీ పంట రుణమాఫీ చేయాలని, తిరిగి విత్తనాలు ఉచితంగా సరఫరా చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

తదనంతరం తెలంగాణ రైతు సంఘం నాంపల్లి మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షుడిగా అందుగుల రాములు, కార్యదర్శిగా పల్లేటి వెంకటయ్య, ఉపాధ్యక్షులుగా దండిగా శంకరయ్య, సహాయ కార్యదర్శిగా వాసిపాక ముత్తయ్య, మరో ఆరుగురిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు లిఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కొమ్ము లక్ష్మయ్య, సైదులు ఎల్లయ్య తదితరులు ఉన్నారు

## ఫిక్సిడ్ వేతనం ఉద్యోగ భద్రత కల్పించాలి

నాంపల్లి,మార్చి 17 (వార్తావేదిక సూర్య): అసెంబ్లీ సమావేశాల్లో ఆశా వర్కర్లకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 18000/- ఫిక్స్ వెతనం నిర్ణయించాలని అర్హులైన వారికి సెకండ్ ఏఎన్ఎం లుగా ప్రమోషన్లు కల్పించాలని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి డిమాండ్ చేశారు.సోమవారం తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) నాంపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో నాంపల్లి ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి తహసిల్దార్ గారికి సమస్యల మీద వినతి పత్రం ఇవ్వడం అందజేశారు.ఈ సందర్భంగా నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలన్నారు. ప్రభుత్వం పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఇస్తున్న పారితోషకాలను 18000 లకు పెంచి ఫిక్స్ వేతనం నిర్ణయించాలని, పారితోషం లేని అదనపు పనులు ఆశాలతో




చేయించకూడదని, ఆశలకు పని భారం తగ్గించాలని పెండింగ్ లో ఉన్న కరోనా రిస్క్ అలవెన్స్ బకాయి డబ్బులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆశ వర్కర్స్ కు ప్రమాద బీమా ,పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ప్రసూతి సెలవులు పైన సర్కులర్ ను వెంటనే జారీ చేయాలని హెల్త్ కార్డ్స్ ఇవ్వాలి ఆశాలకు జాబ్ చార్ట్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్(సిఐటియు) మండల అధ్యక్ష కార్యదర్శులు రామావత్ కవిత, డి సునీత, తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ (సిఐటియు)జిల్లా కమిటీ సభ్యులు కోరె లలిత, శిర మమత, మండల ఉపాధ్యక్షురాలు ఏ కవిత, సునీత,యాదమ్మ, రజిత, జే జేశుక్కి పద్మ,అరుణ, భాగ్యమ్మ, ఇందిరా, అండాలు, అంజమ్మ, సైదమ్మ, పద్మ, నాగమణి, విజయలక్ష్మి, యశోద, రేణుక, కౌసల్య, నీలిమ, తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్ చేతుల మీదుగా బెస్ట్ న్యూస్ పిక్చర్ అవార్డు అందుకున్న ఫోటోగ్రాఫర్ విజయ్

నల్లగొండ టౌన్, మార్చి 17 (వార్తావేదిక సూర్య): తెలంగాణా స్టేట్ ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ నిర్వహించిన బెస్ట్ న్యూస్ పిక్చర్ అవార్డ్స్ ఫంక్షన్ సోమవారం హైదరాబాదు లోని బషీర్బాగ్ ప్రెస్‌క్లబ్ సూరవరం ప్రతాపరెడ్డి ఆడిటోరియం లో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా నల్లగొండ జిల్లా ఆంధ్రజ్యోతి సీనియర్ ఫోటోగ్రాఫర్ ముచర్ల విజయ్ గౌడ్‌కు అవార్డు మరియు నగదుకు పునస్కారాన్ని అందజే శారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత మాట్లాడుతూ.. తెలంగాణ స్టేట్ ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ 2024 ఆగస్టు 19 న నిర్వహించిన రాష్ట్రస్థాయి ఉత్తమ వార్త చిత్రాలకు గాను (బెస్ట్ న్యూస్ పిక్చర్)అవార్డు దక్కిందని, ఈ అవార్డును గవర్నర్ చేతుల మీదుగా అందుకోవడంతో చాలా ఆనందంగా ఉన్నదన్నారు.

గతంలోనూ పలు ఉత్తమ అవార్డులు అందుకొని అందరిప్రశంసలు పొందడంజరిగిందన్నారు.ప్రజ సమస్యలను ఎత్తిచూపుతు ప్రభుత్వాలకు వారధిగా పనిచేస్తూ ఉమ్మడి



ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ ఉద్యమ కాలంలో చాలా ఉత్తమ చిత్రాలు తనకు గుర్తింపుని తెచ్చాయని, ఈ అవార్డ్ రావడం మరింత బాధ్యతను పెంచిందని తెలిపారు.ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు సంఘాల నాయకులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఈనెల 28న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు మహాధర్నా జయప్రదం చేయండి

- జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తెలంగాణ పాలడుగు ప్రభావతి పిలుపు

నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చి 17 (వార్తావేదిక సూర్య): మహిళలకు 2500/-రూపాయలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ తో ఈనెల 28 న నల్గొండ జిల్లా కార్యాలయ ముందు జరిగే మహా ధర్నాను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు పాలడుగు ప్రభావతి పిలుపునిచ్చారు. ఈరోజు కనగల్ మండలం పర్వతగిరి, దర్వేషిపురం గ్రామాలలో సమగ్ర సర్వే నిర్వహించి ప్రజల సమస్యలు తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభావతి మాట్లాడుతూ మహిళల కు ప్రతినెలా 2500/- ఇస్తామన్నా గ్యారంటీ ఏమైనదని ప్రశ్నించారు. ఎన్నికలలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని కోరారు. బస్సు, గ్యాస్, మినహా ఏ ఒక్కటి అమలుకు నోచుకోలేదని తెలిజేశారు.భూమి సమస్యలు సంవత్సరాలు గడిచిన పరిష్కారానికి నోచుకోవడం లేదన్నారు. వృత్తి దారులకు ఆర్థిక సహకారం అందించి ఆడుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో మండల కమిటీ సభ్యులు నెలగొండరాశి లింగయ్య ఎండీ సుల్తానా రాములు లింగయ్య వెంకటయ్య శ్రీరాములు నర్సింహా సైదులు వెంకన్న పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గంగా భవాని, లింగమంతుల స్వామి అనుగ్రహం పొందాలి

### ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి

### బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ, మార్చి 17 (వార్తావేదిక సూర్య): ప్రతి ఒక్కరు గంగా భవాని,లింగమంతుల స్వామి అనుగ్రహం పొందాలి అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. సోమవారం పిఏపల్లి గ్రామంలో గంగా భవాని, లింగమంతుల స్వామి జాతర సందర్భంగా మాజీ శాసన సభ్యులు రవీంద్ర కుమార్ గంగా భవాని, లింగమంతుల దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించు కోవాలి అని ఆయన అన్నారు దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని అయన తెలిపారు ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి అని అయన అన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్‌ని ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వెల్లుగురి వల్లపు రెడ్డి,అర్వపల్లి నర్సింహ, మద సుధాకర్ గౌడ్,బొడ్డుపల్లి మహేందర్,వంగల కృష్ణ రెడ్డి,రాయనబోయిన శ్రీను,



ఎర్ర యాదగిరి, రమావత్ దామోదర్,గొర్ల శ్రీను, బొడ్డుపల్లీ కృష్ణ, బొల్లిగొర్ల కొండల్,బోగది కృష్ణ రెడ్డి,పెర్ల రవి,వెంకన్న, నర్సింహ, శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన రవన్న...

నాంపల్లి, మార్చి 17 (వార్తావేదిక సూర్య): నాంపల్లి మండలంలోని జాన్ తండ గ్రామ పంచాయతీకి చెందిన సపవత్ భాష కమ్లి దంపతుల కుమారుడు సపావత్ నరేష్ మమత రిసెప్షన్ కార్యక్రమం



వారి స్వగృహం నందు జరిగింది ఈ కార్యక్రమానికి నాంపల్లి మండల మాజీ రైతు బంధు సమితి అధ్యక్షుడు ఏడుదొడ్ల రవీందర్ రెడ్డి గారు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.
వీరితో పాటు నాంపల్లి మండల బి ఆర్ ఎస్ ఎస్ టీ సెల్ అధ్యక్షులు సపావత్ సర్దార్, బి ఆర్ ఎస్ నాయకులు జెల్లెలా సైదులు,అందుగుల యాదయ్య,నాంపల్లి మాజీ ఉప సర్పంచ్ సంగెం గణేష్,, తౌర్య, హనుమత్, శ్రీనివాస్, భాష, శ్రీను , జైపాల్, రాజు, రవి, తరుణ్ తదితరులు వున్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






## ఫీల్డ్ అసిస్టెంట్ల మండల అధ్యక్షుడిగా చాంద్ పాషా



**తుర్కపల్లి, మార్చి 17(వార్త వేదిక సూర్య):** తుర్కపల్లి మండలం ఫీల్డ్ అసిస్టెంట్ అసోసియేషన్ మండలఅధ్యక్షుడిగా చాంద్ పాషాను మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా కోశాధికారి ఉపేందర్ సమక్షంలో మండల కమిటీని ఎన్నిక నిర్వహించారు.మండల అధ్యక్షుడిగా చాంద్ పాషా, ఉపాధ్య క్షుడిగా మహేష్,ప్రధాన కార్యదర్శిగా ఇంద్రయ్య, కోశాధికారిగా మాధవి, సహాయ కార్యదర్శులుగా కల్యాణి, స్వాతి, లనుఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ మల్లేష్,పెంటయ్య, కర్ణాకర్, ఉపేందర్, కవిత, జయలక్ష్మి, లలిత, భవాని, రవిలు పాల్గొన్నారు.

## మద్ది మడుగు ఆంజనేయస్వామి దర్శించుకున్న కేతావత్ బీల్యా నాయక్

**దేవరకొండ, మార్చి 17 (వార్తావేదిక సూర్య):** నేరెడుగుమ్ము మండలానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాయిని సుదిర్ రెడ్డి ఆహ్వానం మేరకు మద్ది మడుగు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయానికి చేరుకొని అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బీల్యా నాయక్ తదనంతరం ఆలయ అర్చకులు,



దేవాలయ కమిటీ సభ్యులు బీల్యా నాయక్ ని ఘనంగా సన్మానించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నేనావత్ కిషన్ నాయక్, బిఆర్ఎస్ దేవరకొండ మండల అధ్యక్షులు టివిఎన్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్,దేశవత్ రాములు నాయక్,చారి,హరి నాయక్, రాజు నాయక్, నర్సింహా,రవి,మోతిరాం, జైపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## హిందూ దేవాలయ నిర్మాణానికి ముస్లిం సోదరుడి దాతృత్వం...

**నాంపల్లి,మార్చి 17 (వార్తావేదిక సూర్య):** నాంపల్లి మండల కేంద్రంలో నూతనంగా నిర్మించబడుతున్న శ్రీ శ్రీ సీత రామాంజనేయ స్వామి దేవాలయం నిర్మాణం అభివృద్ధి పనుల కొరకు నాంపల్లి మండల పరిధిలో గల తిరుమల గిరి గ్రామానికి చెందిన మహమ్మద్ రావుఫ్ (చోటే) 60000 సహాయం



చేశారు.ఈ సందర్భంగా దాత మాట్లాడుతూ కుల మత భేదాలు వుండకూడదు అని వున్న కులం మానవ కులం,వున్న మతం మానవత్వం అని అన్నారు.ఈ కార్యక్రమంలో కోట రఘునందన్,సంగెం గణేష్,,ఆనంద్,లవయ తదితరులు పాల్గొన్నారు.

## ముష్టిపల్లి హైస్కూల్లో వీడ్కోలు సమావేశం భావోద్రేకానికి గురైన విద్యార్థులు..

**నాంపల్లి,మార్చి 17 (వార్తావేదిక సూర్య):** నాంపల్లి మండలంలోని ముష్టిపల్లి హైస్కూల్లో సోమవారం ఎస్ఎస్సి 2024బి25 బ్యాచ్ విద్యార్థులకు పాఠశాల ప్రాంగణంలో వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మునగాల శ్రీనివాసరావు తొలి పలుకులు అందించగా విద్యా ర్థుల భావోద్వేకాలు ఉపాధ్యా యులను మరింత ఉద్వేగానికి గురిచేశాయి. 9వ తరగతి విద్యార్థులు ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో ప్రధానో పాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థి దశలో కష్టపడి చదివితే ఉన్నత శిఖరాల అధిరోహించవచ్చని సూచించారు. అదేవిధంగా ఉపాధ్యాయులు పలు సూచనలు చేశారు అనంతరం విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి పలువురిని ఆకర్షింప చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమాదేవి, కృపాచారి , సుధాకర్ రెడ్డి, రాజేశ్వరి,, వీరయ్య, దామోదర చారి, విష్ణు నారాయణ, LFL హెడ్మాస్టర్ శ్రీధర్ రెడ్డి ఉపాధ్యాయులు మహిత వెంకన్న ఝాన్సీ విద్యార్థులు పాల్గొన్నారు.








# శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం..

### ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవం

### ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్న మాజీ మునిసిపల్ చైర్మన్ వెనురెడ్డి రాజు, కాంగ్రెస్ మునుగోడు ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్.

### నూతన పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించిన చౌటుప్పల్ ప్రముఖులు, అభిమానులు, పార్టీ శ్రేణులు

**చౌటుప్పల్,మార్చి 17 (వార్తా వేదిక సూర్య):**
చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని చిన్న కొండూరు రోడ్డులో ఉన్న శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం సోమవారం దేవాలయ ఆవరణలో ఘనంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ శ్రీమతి వెంకటలక్ష్మి చైర్మన్ మరియు ధర్మకర్తలను ప్రమాణ స్వీకారం చేయించారు.






చైర్మన్ బొబ్బిళ్ళ మురళి, ధర్మకర్తలుగా కామిశెట్టి చంద్రశేఖర్ గుప్తా, గుర్రం వెంకటేశం, వరకాల వెన్నెల రవి గౌడ్, తూర్పాటి నరసింహ లను ప్రమాణ స్వీకారం చేయించారు.

ఈ సందర్భంగా చైర్మన్ ప్రమాణ స్వీకారం చేసిన బొబ్బిళ్ళ మురళి మాట్లాడుతూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నాపై నమ్మకంతో దేవాలయ చైర్మన్ మరియు మా ధర్మకర్తలను ఎన్నిక చేయడంలో సహకరించినందున మరింత బాధ్యతతో దేవాలయ అభివృద్ధికి పాటుపడతామని ఆయన అన్నారు రాబోయే కాలంలో దేవాలయ నిర్మాణానికి నా వంతు కృషి చేసి అభివృద్ధిలోకి తీసుకువస్తానన్నారు.

ఈ సందర్భంగా చౌటుప్పల్ ప్రాంత విద రాజకీయ నాయకులు వ్యాపారస్తులు పుర ప్రముఖులు దేవాలయాభివృద్ధికి సహకరించాలని కోరారు సీతారామచంద్రస్వామి దేవాలయ కమిటీ చైర్మన్ మరియు ధర్మకర్తల ఎన్నిక సంబంధించి సహకరించిన కాంగ్రెస్ పార్టీ పెద్దలకు పూర్వక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం చైర్మన్ ను పూలమాలలతో బొకేలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ పురపాలక మాజీ చైర్మన్, వెన్ రెడ్డి రాజు,



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇన్చార్జి పబ్బు రాజు గౌడ్, చిలుకూరు ప్రభాకర్ రెడ్డి మాజీ జెడ్పిటిసి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు సూరి నరసింహ గౌడ్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్ మాజీ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మోగుదాల రమేష్ గౌడ్, బడుగు మాణిక్యం, ముత్యాల భూపాల్ రెడ్డి , మాజీ కౌన్సిలర్స్ సంద గల్ల విజయ, బొడిగె అరుణ బాలకృష్ణ గౌడ్, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, మంచి కంటి భాస్కర్ గుప్తా సోమవారపు సత్తయ్య గుప్తా, మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్, గుజ్జుల రవీందర్ రెడ్డి, బడుగు శ్రీరాములు, పోలోజు రాజు, పోలోజు శ్రీనివాసాచారి, అమ్మానాన్న పుణ్యక్షేత్రం వ్యవస్థాపకులు గట్టు శంకర్, పాశం సంజయ్ బాబు, బొంగు జంగయ్య గౌడ్, కోసనం రామిరెడ్డి ఉష్కాగుల రమేష్ గౌడ్ రావుల






స్వామి, కేతరాజు అచ్చయ్య, బడుగు బాలరాజు, కామిశెట్టి వెంకటేశ్వర్లు, చింతల తిరుమలరెడ్డి, ఉడుగు శ్రీనివాస్ గౌడ్, లింగాల లింగస్వామి గౌడ్, బత్తుల విప్లవ గౌడ్, దేప రాజు, చెరుకు లింగస్వామి గౌడ్, పందుల రాజేష్ గౌడ్, బొబ్బిలి శ్రీనివాస్, బొబ్బిలి రాజు, బొబ్బిళ్ళ సామ్రాట్, బండమీద ఎల్లయ్య, దేవాలయ ప్రధాన అర్చకులు శ్రీ పెద్ది సుధాకర్ శర్మ , అయ్యప్ప స్వామి దేవాలయ అర్చకులు ఓంకార్ శాస్త్రి , చింతల సాయిలు, ఉప్పు ఆంజనేయులు, గోష్క బిక్షపతి, గోష్క అంజయ్య, నాంపల్లి శ్రీనివాస గుప్తా, కంచరకుంట్ల రామ్ రెడ్డి, పస్తం గంగరాములు, చిరంజీవి పాక, చింతకింది అంజయ్య గౌడ్, నాగభూషణ్ చారి, అనుముల శ్రీనివాస్, గోశిక రవి, ఉడుగు రమేష్ గౌడ్, మునుకుంట్ల జంగయ్య గౌడ్, పబ్బు శిరిగౌడ్, దాకోజి అజయ్, తదితరులు పాల్గొన్నారు.

### పదవ తరగతి విద్యార్థులకు

# పరీక్షా సామాగ్రి పంపిణీ



**నల్లగొండ టౌన్, మార్చి 17 (వార్తా వేదిక సూర్య):** నార్కట్పల్లి మండలంలోని అమ్మనబోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ప్రస్తుతం పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు అమ్మనబోలు స్టూడెంట్స్ ఫౌండేషన్ (ఎ ఎస్ ఎఫ్) ఆధ్వర్యంలో జరిగిన పరీక్ష సామాగ్రి పంపిణీ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన నార్కట్పల్లి మండల సబ్ ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్ చేతుల మీదుగా పరీక్షా సామాగ్రిని పదవ తరగతి విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ ఫౌండేషన్ ద్వారా ఇలాంటి సహాయ కార్యక్రమాలను నిర్వహిస్తున్న పూర్వ విద్యార్థులను మరియు ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఇక్కడ పని చేసిన పూర్వపు వ్యాయామ ఉపాధ్యాయులు చింతకాయల పుల్లయ్య ని వారు అభినందించారు.

అదేవిధంగా విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని లక్ష్యసాధన కోసం శ్రమిస్తూ చదువులో మరియు క్రీడలలో రాణిస్తూ ఉన్నత శిఖరాలను చేరుకోవాలని, విద్యార్థులకు సూచించారు.యువత డ్రగ్స్ మరియు మత్తు పానీయాలు బారిన పడకుండా ఏదో ఒక మంచి పని లో నిమగ్నమవుతు ఆర్థికంగా స్థిరపడాలని,వారు యువతకు సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేఖర్ రెడ్డి మరియు అమ్మనబోలు స్టూడెంట్స్ ఫౌండేషన్ చైర్మన్ చింత కాయల పుల్లయ్య, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, ఫౌండేషన్ సభ్యులైన పూర్వ విద్యార్థులు శివ, రమేష్, సతీష్ కిరణ్ ,గణేష్ ,నాగరాజు, శ్రీకాంత్ ,శంకర్, శ్రవణ్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## యువత స్వయం శక్తితో ఎదగాలి

### దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

**దేవరకొండ,మార్చి 17 (వార్తావేదిక సూర్య):** యువత స్వయం శక్తితో ఎదగాలి అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు కొండమల్లేపల్లి మండలం చింతకుంట్ల గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన కార్తీక్ స్వాతిక్ ప్యూరి ఫైడ్ డ్రింకింగ్ వాటర్ ప్లాంట్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం యువతను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతంలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆయన అన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రమావత్ దస్రు నాయక్, కేసాని లింగా రెడ్డి, బొడ్డుపల్లి కృష్ణ,రమావత్ తులిసిరామ్,ఇస్లావత్ అభిషేక్, రమావత్ రమేష్ నాయక్, కావాటి వెంకటేష్, పంది హరికృష్ణ,పిల్లి పరమేశ్, ఎటేల్లి రాంబాబు, షేక్ ఇస్మాయిల్, తరి గోవర్దన్, కొమ్ము ఉదయ్, కొర్ర బీమా నాయక్ జిగ్రు భావోజి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఐసిడిఎస్‌ను నిర్వీర్యం చేసే పిఎం శ్రీ మొబైల్ సెంటర్స్ ఉపసంహరించుకోవాలి

### రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 18,000 వెంటనే అమలు చేయాలని కలెక్టరేట్ ముందు మహాధర్నా

### సి ఐ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి

**నల్లగొండ టౌన్, మార్చి 17 (వార్తా వేదిక సూర్య):** తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నల్గొండ జిల్లా కలెక్టరేట్ దగ్గర అంగన్వాడి ఉద్యోగులు పెద్ద ఎత్తున మహా ధర్నా నిర్వహించడం జరిగింది. మహా ధర్నాను ఉద్దేశించి సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ.. "కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రైవేటీకరణ విధానాల ద్వారా ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేయాలని కుట్రలు చేస్తున్నదని అందులో భాగంగా చట్టాన్ని తెచ్చి ఐసిడిఎస్ ను మూతపడే పరిస్థితులకు దారి తీస్తున్నాయని" వారన్నారు.

గత 50 ఏళ్ల నుంచి కొనసాగుతున్న ఐసిడిఎస్‌ను అంగన్వాడి ఉద్యోగుల హక్కులను నష్టం కలిగించే విధంగా ఈ విధానాలు ఉన్నాయని వారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఐసిడిఎస్ నిర్వీర్యం కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ చట్టానికి వ్యతిరేకంగా అసెంబ్లీలో




ఐసిడిఎస్ రక్షణ కోసం తీర్మానం చేయాలని వారు డిమాండ్ చేశారు. గత ఎన్నికల సందర్భంగా మ్యానిఫెస్టోలో పొందుపరిచిన కనీస వేతనం 18000 ఈ బడ్జెట్లో ప్రతిపాదించాలని రాష్ట్ర ముఖ్యమంత్రిని వారు కోరారు.

అదేవిధంగా అంగన్వాడి ఉద్యోగులు రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్ కు రెండు లక్షలు, ఆయాలకు లక్ష రూపాయలు చొప్పున ఇస్తామని మంత్రి సీతక్క తెలియజేశారు. కానీ వారు ఈ సందర్భంగా మాట తప్పి 50,000 కు కుదించడం చాలా అన్యాయమని వారు అన్నారు. మినీ అంగన్వాడి ఉద్యోగులకు 10 నెలల నుండి వేతనాలు చెల్లించకుండా పస్తులు వుంచారు. వెంటనే జీతాలు ఇవ్వాలని కోరారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి ఎన్ఇపీ అమలు చేసే సంవత్సరాల పిల్లలను విద్యాశాఖలో విలీనం చేసి ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేసి ధ్వంసం చేయాలని చూస్తున్నారని వారు అన్నారు. పేద ప్రజలకు ఐసిడీఎస్ ను దూరం చేసే కుట్రలను ఎదుర్కోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. అంగన్వాడి ఉద్యోగులకు టీఏ,డీఏలు కులగణన లెక్కలు బిఎల్ఓ ల సర్వేలు డబ్బులు వెంటనే విడుదల చేయాలని వారు కోరారు. వచ్చే మే నెలలో టీచరు- ఆయాలకు మే నెల అంతా సెలవులు ప్రకటించి విద్యార్థులను ఆదుకోవాలని కోరారు. ఈ ధర్నా అనంతరం 23 కోరికల డిమాండ్ పత్రాన్ని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కి అందజేశారు.



# ఆది కెరీర్‌ను 'షణ్ముఖ' మలుపు తిప్పాలని కోరుకుంటున్నాను: రఘు నందన్ రావు

ఆది సాయికుమార్, అవికాగోర్ జంటగా నటిస్తున్న డివోషనల్ థ్రిల్లర్ 'షణ్ముఖ' . ఈ చిత్రానికి షణ్ముగం సాప్పని దర్శకుడు. శాసనసభ అనే పాన్ ఇండియా చిత్రంతో అందరికి సుపరిచితమైన సంస్థ సాప్‌బ్రో ప్రొడక్షన్స్ సంస్థ తమ ద్వితీయ చిత్రంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తుంది. సాప్పని బ్రదర్స్ సమర్పణలో తులసీరామ్ సాప్పని, షణ్ముగం సాప్పని, రమేష్ యాదవ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సన్సేషనల్ సంగీత దర్శకుడు రవి బసూర్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు.

ఈ చిత్రాన్ని మార్చి 21న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నారు. కాగా ఈ చిత్రం ప్రీరిలీజ్ వేడుక హైదరాబాద్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యి ఆమన మట్లాడుతూ '' షణ్ముఖ ఈ టైటిల్‌లోనే ఎంతో పత్యేకత ఉంది. ఆది కెరీర్‌కు మలుపు తిప్పే సినిమాలా ఉండాలని కోరుకుంటున్నాను. గొప్ప నటుడు సాయికుమార్ వారసుడిగా ఆదికి మంచి పేరు ఉంది. ఈ సినిమాలోని నటీనటులకు, సాంకేతిక నిపుణులకు అందరికి మంచి పేరు తీసుకరావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. షణ్ముఖ టైటిల్‌కు తగ్గట్టుగా దర్శకుడు షణ్ముగం ఈ చిత్రం విషయంలో మల్టీ టాలెంటెడ్‌ను చూపించాడు. తప్పకుండా ఈ చిత్రం అందరికి విజయాన్ని అందిస్తుందని నమ్ముతున్నాను' అన్నారు.

# గోవిందా స్టైల్లో సల్మాన్



బాలీవుడ్‌కా భాయ్ సల్మాన్‌ఖాన్ స్టైలే వేరప్పా. ఎప్పుడూ అభిమానుల గుండెల్లో ఐకాన్‌గా నిలుస్తాడు. స్పార్క్ ఉన్న సూట్లు, స్టైలిష్ క్యాజువల్స్.. ఇతర డిజైనర్ దుస్తుల్లో ప్రతిసారీ సిగ్నేచర్ స్టైల్ తో ఆకట్టుకుంటాడు. అతడి ఛామింగ్ లుక్స్ కి ప్రత్యేకించి ఫాలోయింగ్ ఉంది. కానీ ఎందుకో ఒక్కసారిగా వింతగా మారాడు. అందరిలో అనుమానాలు రేకెత్తించాడు. తాజాగా ఓవర్ ది టాప్ లుక్ తో అభిమానులను దిగ్భ్రాంతికి గురిచేసాడు. కొందరు అతడిని గోవిందాలా మారాడేమిటీ? అని కామెడీలు చేస్తున్నారు. సల్మాన్ కూడా రణ్ వీర్ లా ట్రై చేయాలనుకున్నాడా? కానీ ఇది ఇంకేదో అయింది.. పూర్తిగా తేడా కొట్టింది! అని కొందరు నెటిజనులు కామెంట్లు చేస్తున్నారు. సల్మాన్ ముంబై లోని ఓ డబ్బింగ్ స్టూడియో వెలుపల కనిపించినప్పుడు ఇలా బోల్డ్ డ్రెస్ లో కనిపించాడు. అతడి కొత్త రూపం నిజానికి ఫ్యాషన్ ఔత్సాహికులలో ఉత్సాహం పెంచింది. కానీ ప్రతిసారీ జెంటిల్ మేన్ శైలితో ట్రెండ్ సెట్టింగ్ సెలక్షన్స్ తో అలరించే సల్మాన్, లూయిస్ విట్టన్ మోనోగ్రామ్ జాకెట్ ప్రింటెడ్ దుస్తుల్లో వింతగా కనిపించాడు. ప్రింటెడ్ క్రూ లేయర్డ్-నెక్ టీ-షర్ట్ , యాసిడ్-వాష్డ్ డెనిమ్ జీన్స్ ట్రిపుల్-టోన్డ్ బ్లూ ఎల్వీ జాకెట్ తో తో అతడు కొంత విచిత్రంగా కనిపించాడు. అతడి చెవిపోగులు, బేస్ బాల్ క్యాప్, హై-యాంకిల్ బ్లాక్ స్నీకర్స్, చంకీ రింగులు, స్టేట్‌మెంట్ వాచ్ అతడి బ్రాస్‌లెట్ వంటివి సిగ్నేచర్ స్టైల్ ని ఎలివేట్ చేసినా కానీ, అతడు ధరించిన దుస్తులు ఎబ్బెట్టుగా ఉన్నాయని కామెంట్లు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం సల్మాన్ అభిమానులు అయోమయంలో ఉన్నారు. అతడు గోవిందాను చూసి స్ఫూర్తి పొందాడా? అని పలువురు ప్రశ్నిస్తున్నారు.



# అర్జున్ S/O వైజయంతి 20 ఏళ్లు గుర్తుండిపోయే సినిమా : నందమూరి కళ్యాణ్ రామ్

నందమూరి కళ్యాణ్ రామ్ మోస్ట్ ఎవైటెడ్ యాక్షన్ ఫ్యామిలీ డ్రామా 'అర్జున్ S/O వైజయంతి' ఫస్ట్ లుక్ పోస్టర్, ప్రీ-టీజర్ తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. విజయశాంతి ఈ చిత్రంలో పవర్ ఫుల్ పాత్రని పోషిస్తున్నారు. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహించిన అర్జున్ S/O వైజయంతి' ని అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్లపై అశోక్ వర్ధన్ ముప్పా సునీల్ బలుసు నిర్మించారు. ఈ చిత్ర టీజర్ ని మేకర్స్ లాంచ్ చేశారు. ఐపీఎస్ ఆఫీసర్ విజయశాంతి విధి నిర్వహణలో నేరస్థులపై కాల్పులు జరపడంతో టీజర్ ప్రారంభమవుతుంది. చావుకి ఎదురెళ్ళిన ప్రతిసారి ఆమెకు కొడుకు అర్జున్ ముఖం గుర్తుకు వస్తుంది. వైజాగ్‌లో నేరస్థులని నియంత్రించడంలో పోలీసులు, కోర్టులు రెండూ విఫలమైనప్పుడు, అర్జున్ పరిస్థితని తన చేతుల్లోకి తీసుకుంటాడు. చట్టాన్ని ధిక్కరించే ఎవరినీ శిక్షించకుండా ఉండనివ్వనని విజయశాంతి చెప్పడం, అర్జున్ అమ్మకు బర్త్ డే విషెష్ చెప్పడంతో టీజర్ ఎండ్ అవ్వడం చాలా ఇంట్రస్టింగ్ గా వుంది. అర్జున్ S/O వైజయంతిలో దర్శకుడు ప్రదీప్ చిలుకూరి యాక్షన్, డ్రామా, భావోద్వేగాలను అద్భుతంగా బ్లెండ్ చేశాడు. మదర్ డ్యూటీ, కొడుకు కోపం, మంచి, చెడుల మధ్య ఒక ఎపిక్ స్టోరీగా ప్రెజెంట్ చేశాడు. నందమూరి కళ్యాణ్ రామ్ ఇప్పటివరకు తన మోస్ట్ ఇంటెన్స్ పెర్ఫార్మెన్స్ అంధించాడు. అద్భుతమైన యాక్షన్ సన్నివేశాలతో అదరగొట్టాడు. విజయశాంతి కంబ్యాక్ గొప్పగా వుంది. ఆమె తన పాత్ర ఇంటెన్స్ ను, తల్లి యొక్క లోతైన భావోద్వేగాన్ని అద్భుతంగా తెరపైకి తీసుకోచ్చారు. వారి కెమిస్ట్రీ నెరేటివ్ కి డెప్త్ అండ్ ఇంపాక్ట్ ని యాడ్ చేస్తోంది.

# ఎన్టీఆర్ ప్లానింగ్‌లో గందరగోళం

ఎన్టీఆర్ ఆర్‌ఆర్‌ఆర్ సినిమా కోసం దాదాపు నాలుగు ఏళ్లు కేటాయించారు. 2018లో అరవింద సమేత సినిమాతో వచ్చిన ఎన్టీఆర్ ఆ తర్వాత 2022లో ఆర్‌ఆర్‌ఆర్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. కొన్ని కారణాల వల్ల ఆర్‌ఆర్‌ఆర్ తర్వాత కూడా ఎన్టీఆర్‌కి గ్యాప్ వచ్చింది. ఆ సినిమా తర్వాత రెండేళ్లకు అంటే 2024లో దేవర సినిమా వచ్చింది. కొరటాల శివ దర్శకత్వంలో వచ్చిన దేవర సినిమా యావరేజ్ టాక్ సొంతం చేసుకున్నా మంచి వసూళ్లను రాబట్టింది. ఎన్టీఆర్ తదుపరి సినిమాలు ఏంటి అంటే చాలా పెద్ద జాబితా ఉంది. ప్రస్తుతం ఆయన చేస్తున్న సినిమాల లైనప్ చూసి, కొత్తగా ఎంపిక చేసుకుంటున్న సినిమాలను చూసి ఫ్యాన్స్ తెగ మురిసిపోతున్నారు. ఈ ఏడాదిలో ఎన్టీఆర్ నటిస్తున్న 'వార్ 2' సినిమా విడుదల కాబోతుంది. హృతిక్ రోషన్ గాయం కారణంగా షూటింగ్ ఆలస్యం అయింది కానీ లేదంటే ఇప్పటి వరకు వార్ 2 షూటింగ్ పూర్తి అయ్యేది. షూటింగ్ ఆలస్యం అవుతున్నా కచ్చితంగా సినిమాను ఈ ఏడాది ఆగస్టులోనే సినిమాను విడుదల చేస్తామని మేకర్స్ చెబుతున్నారు. 2025లో ఎన్టీఆర్ నటిస్తున్న వార్ 2 విడుదల కావడం కన్ఫర్మ్. ఇక 2026లో ఎన్టీఆర్ నటిస్తున్న డ్రాగన్ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. కేజీఎఫ్, సలార్ చిత్రాల దర్శకుడు ప్రశాంత్ నీల్ డ్రాగన్ సినిమాకు దర్శకత్వం వహిస్తున్న విషయం తెల్సిందే. ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ కాంబో మూవీ కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. డ్రాగన్ సినిమా ఇప్పటికే రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కాగా వచ్చే ఏడాదిలో జనవరి నెలలో సంక్రాంతి కానుకగా విడుదల చేయాలని నిర్ణయించుకున్నారు. సంక్రాంతి కానుకగా డ్రాగన్ వస్తే ఫ్యాన్స్‌కి పండగే. డ్రాగన్ తర్వాత ఎన్టీఆర్ నటించబోతున్న సినిమా ఏంటి అనే విషయమై ఇప్పటికే క్లారిటీ వచ్చింది. నెల్సన్ దిలీప్ దర్శకత్వంలో ఒక సినిమాను ఎన్టీఆర్ చేయబోతున్నాడు. ఆ సినిమాకు సంబంధించిన కథ చర్చలు జరిగాయి.

పూర్తి స్థాయి స్క్రిప్ట్‌తో నెల్సన్ రావాల్సి ఉంది. ప్రస్తుతం నెల్సన్ చేస్తున్న సినిమా పూర్తి కావడానికి ఏడాది సమయం పడుతుంది. కనుక



ఆ తర్వాత ఎన్టీఆర్‌తో ఆయన సినిమా ఉంటుంది.

# అతిలోక సుందరిలా... నటించాలి

అతిలోక సుందరి శ్రీదేవికి ఉన్న ఫ్యాన్ ఫాలోయింగ్ అంతా ఇంతా కాదు. ఎంతో మంది సెలబ్రిటీలు సైతం ఆమెను అభిమానిస్తుంటారు. రీసెంట్ గా ఓ ఫ్యాషన్ టూర్ లో పాల్గొన్న తమన్నా భాటియాకు ఓ ప్రశ్న ఎదురైంది. ఆన్ స్క్రీన్ పై ఎలాంటి తరహా పాత్రలు పోషించాలనుంది అని అడిగినప్పుడు తమన్నా క్షణం ఆలోచించకుండా వెంటనే శ్రీదేవి పేరు చెప్పింది. శ్రీదేవి 2018లో దురదృష్టవశాత్తూ బాత్ టబ్ లో పడి నీటిలో మునిగి చనిపోయిన విషయం తెలిసిందే. శ్రీదేవిపై తమన్నా తన అభిమానాన్ని ఈ ఈవెంట్ లో వెల్లడించింది. శ్రీదేవి సూపర్ ఐకానిక్ అని, ఆన్ స్క్రీన్ శ్రీదేవిగా నటించాలని కోరుకుంటున్నట్టు తమన్నా తెలిపింది.

శ్రీదేవి మేడమ్ ను ఆరాధించే వ్యక్తుల్లో తాను కూడా ఒకరని తమన్నా ఈ సందర్భంగా చెప్పుకొచ్చింది. స్టీరియోటైప్ పాత్రల నుంచి కామెడీ, డ్రామా వరకు ఎన్నో జానర్లలో పలు విభిన్న పాత్రలను పోషించి ఇండియన్ సినీ హిస్టరీలోనే మొదటి మహిళా సూపర్ స్టార్ గా శ్రీదేవి గుర్తింపు పొందారని తమన్నా చెప్పింది. తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో శ్రీదేవి 50 సంవత్సరాలకు పైగా వివిధ రంగాల్లో కొనసాగారని, మిస్టర్ ఇండియా, సద్మా, హిమ్మత్ వాలా, ఖుదా గవా, లాడ్లా, ఇంగ్లీష్ వింగ్లీష్, మామ్ లాంటి గుర్తుండిపోయే సినిమాల్లో శ్రీదేవి నటించారని తమన్నా తెలిపింది. ఇక తమన్నా విషయానికొస్తే అమ్మడు ఆఖరిగా నీరజ్ పాండే దర్శకత్వంలో వచ్చిన సికిందర్ కా ముఖద్దర్ సినిమాలో నటించింది.



# ఏప్రిల్ 4న లైఫ్ (లవ్ యువర్ ఫాదర్)!

దివంగత లెజెండరీ సింగర్ ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం తనయుడు సింగర్ ఎస్.పి. చరణ్ చాలా ఏళ్ళ తర్వాత 'లైఫ్' (లవ్ యువర్ ఫాదర్) అనే సినిమాతో మళ్ళీ రీ ఎంట్రీ ఇస్తున్నారు. మనీషా ఆర్ట్స్, అన్నపరెడ్డి స్టూడియోస్ బ్యానర్స్ పై కిషోర్ రాఠీ, మహేష్ రాఠీ, రామస్వామి రెడ్డి నిర్మాతలుగా పవన్ కేతరాజు దర్శకత్వంలో ఈ లైఫ్ (లవ్ యువర్ ఫాదర్) సినిమా రాబోతుంది. శ్రీహర్ష, కషిక కపూర్ జంటగా SP చరణ్, నవాబ్ షా, ప్రవీణ్, భద్రం, రఘుబాబు, షకలక శంకర్, రియా.. వంటి నటీ నటులు ఈ సినిమాలో ముఖ్య పాత్రలు పోషించారు. ఇక ఈ సినిమాకు సీనియర్ స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ మెలోడీ బ్రహ్మ మణిశర్మ సంగీతం అందించారు. తాజాగా ఈ సినిమా ఫస్ట్ కాపీ వచ్చింది. ఆ కాపీని చూసి సంతోషించిన మూవీ టీం మీడియాతో మాట్లాడారు. నిర్మాత అన్నపరెడ్డి రామస్వామి రెడ్డి మాట్లాడుతూ.. "సినిమా చాలా బాగా వచ్చింది. సినిమాలో ఎక్కువ భాగం కాశీలోనే షూట్ చేసాం.

ఈ సినిమాలో దైవత్వంతో పాటు తండ్రి కొడుకుల మధ్య ఉన్న బంధాన్ని కూడా చాలా బాగా చూపించబోతున్నాం. ఫస్ట్ కాపీ చూశాక RR చాలా అద్భుతంగా అనిపించింది. సినిమాపై మా నమ్మకం ఇంకా పెరిగింది. వెంటనే మణి శర్మ గారిని సత్కరించడానికి వెళ్ళాం. RR బాగా కుదిరినందుకు ఆయన కూడా చాలా సంతోషించారు. ఇక ఈ సినిమాను ఏప్రిల్ 4న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నాం. ఈ నెల 27న ప్రీ రిలీజ్ ఈవెంట్ జరుపుతాం" అని తెలిపారు.




Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI. Title-Code:- TELTEL12333,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**